జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన

నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?

మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది

వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 7 సంచిక 116 | హైదరాబాద్, జులై 10 సోమవారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

# పింఛన్‌ల పెంపు..?!

## త్వరలో.. వెలువడనున్న మరో వరం

హైదరాబాద్, : ప్రత్యర్థి పార్టీల హామీలను చిత్తుచేసే విధంగా భారాస అధినేత కేసీఆర్ భారీ వ్యూహాన్ని అమలు చేయాలని నిర్ణయించారు. దివ్యాంగులు, ఒంటరి మహిళలు, చేనేత కార్మికులకు ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్‌ను మరింత పెంచాలని ప్రతిపాదించినట్లు సమాచారం. ఎన్నికల ప్రణాళికలో చేర్చకుండా పెంచే మొత్తాన్ని వెనువెంటనే అమలు చేసేలా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. దివ్యాంగులకు గతంలో ఇస్తున్న పింఛన్‌ను రూ.4వేలకు పెంచుతూ ఇటీవల మంచిర్యాలలో జరిగిన ప్రగతి నివేదిన సభలో ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ మొత్తాన్ని మరింత పెంచేందుకు కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. అలాగే ఒంటరి మహిళలు, చేనేత కార్మికులకు ప్రస్తుతమిస్తున్న రూ.2016ను రెట్టింపు చేసే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. పింఛన్‌ను పెంచడం వల్ల ప్రభుత్వ ఖజానాపై పడే భారానికి సంబంధించి ఇప్పటికే ఆర్థికశాఖ ద్వారా సమాచారం తెప్పించుకున్న సీఎం కేసీఆర్ అందుకు అనుగుణంగా వ్యూహ రచన చేస్తున్నట్లు చెబుతున్నారు. నిరుద్యోగ భృతిని కూడా భారీగా చెల్లించాలన్న నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. రాష్ట్రంలో నిరుద్యోగుల సంఖ్యపై పూర్తి వివరాలు ఇవ్వాలని కార్మిక, ఉపాధి కల్పనా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని కోరినట్లు సమాచారం. ప్రభుత్వం ఇప్పటికే రెండున్నర లక్షల ఉద్యోగాలను భర్తీ చేసిందని, ఇంకా ఎంతమంది నిరుద్యోగులుగా ఉన్నారన్న సమాచారం వచ్చిన వెంటనే నిరుద్యోగులకు సంబంధించి నిర్ణయం తీసుకొని, వెంటనే అమలులోకి తెచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆయన నిర్ణయించారు. రాష్ట్రంలో 30లక్షల జనాభా ఉన్న మున్నూరు కాపులకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇందుకు సంబంధించిన విధాన ప్రకటన కూడా ఈ నెలలో వచ్చే అవకాశముందని ముఖ్యమంత్రి కార్యాలయ వర్గాలు చెబుతున్నాయి.



# సికింద్రాబాద్ మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న కేసీఆర్ దంపతులు



హైదరాబాద్: ముఖ్యమంత్రి కేసీఆర్ దంపతులు ఆదివారం సికింద్రాబాద్ మహంకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సీఎం దంపతులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం సీఎం కేసీఆర్ ఆయన సతీమణి శోభతో కలిసి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మహంకాళి అమ్మవారికి ముఖ్యమంత్రి దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు. ఆ తర్వాత డిప్యూటీ స్పీకర్ పద్మారావు నివాసంలోని ముత్యాలమ్మ గుడిలో సీఎం దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఆ తర్వాత పద్మారావు కుటుంబసభ్యులతో కలిసి ఫొటో సెషన్‌లో పాల్గొన్నారు. అంతకుముందు ఎమ్మెల్సీ కవిత కూడా సికింద్రాబాద్ మహంకాళి అమ్మవారిని దర్శించుకుని అమ్మవారికి బంగారు బోనం సమర్పించారు.



## ఇతర పార్టీలను చీల్చి కాషాయ పార్టీలో కలిపేసుకుంటున్నారు: సంజయ్ రౌత్

ముంబై : కాషాయ పార్టీ అధికారమే లక్ష్యంగా ఎంతకైనా దిగజారుతుందని శివసేన నేత (యూబీటీ), ఎంపీ సంజయ్ రౌత్ పేర్కొన్నారు. ఇతర పార్టీలను చీల్చి ఆపై వారిని తమ పార్టీలో కలిపేసుకుంటున్నారని ఆరోపించారు. బీజేపీ విపక్ష ప్రభుత్వాలను కుట్రపూరితంగా ఇబ్బందులకు గురిచేస్తోందని అన్నారు. మహారాష్ట్రలోనూ ఇదే జరిగిందని, అత్యంత అవినీతి పరులు కాషాయ కండువా కప్పుకోగానే నీతిమంతులుగా ప్రకటిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఎన్సీపీ చీఫ్ శరద్ పవార్ దేశ పరిస్థితిపై చేసిన వ్యాఖ్యలు ప్రస్తుత రాజకీయ దుస్థితికి అద్దం పడతాయని అన్నారు. బీజేపీ స్వార్థపూరిత వైఖరే మహారాష్ట రాజకీయ సంక్షోభానికి కారణమని పేర్కొన్నారు. కాగా, శరద్ పవార్‌పై తిరుగుబాటు బావుటా ఎగరేసిన అజిత్ పవార్ 9 మంది ఎమ్మెల్యేలతో పార్టీ ఫిరాయించి షిండే సర్కార్‌లో చేరడంతో ఎన్సీపీ నిట్టనిలువునా చీలిన సంగతి తెలిసిందే.

# ఎంపీ విజయేంద్రప్రసాద్‌తో బండి సంజయ్ భేటీ..

హైదరాబాద్, : ప్రముఖ సినీ రచయిత, రాజ్యసభ సభ్యుడు విజయేంద్రప్రసాద్‌తో .. ఎంపీ బండి సంజయ్ భేటీ అయ్యారు. ఆదివారం రాత్రి హైదరాబాద్‌లోని ఆయన నివాసానికి వెళ్లిన బండి అరగంటకు పైగా పలు విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్న వరంగల్ సభలోని బండి ప్రసంగాన్ని తిలకించారు. ప్రసంగం పూర్తిగా విన్నాక బండికి పలు సలహాలు, సూచనలు విజయేంద్రప్రసాద్ చేసినట్లు తెలియవచ్చింది. అయితే ఈ భేటీ వెనుక ఏం జరిగింది..? ఈ సమయంలోనే ఎందుకు భేటీ అయ్యారు..? అనేది తెలియట్లేదు గానీ సోషల్ మీడియాలో, బీజేపీ, బీఆర్ఎస్ శ్రేణులు చిత్ర విచిత్రాలుగా చెప్పుకుంటున్నారు.

**టాక్ ఇదీ..?**

కాగా.. బీజేపీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా సూచన మేరకు బండి.. విజయేంద్రప్రసాద్ ఇంటికెళ్లి భేటీ అయ్యారని విశ్వసనీయ వర్గాల సమాచారం. ఆ మధ్య 'రజాకార్ ఫైల్స్' సినిమాకు దర్శకత్వం వహించాల్సిందిగా సీనియర్ నేతలు తరుణ్ చుగ్, బండి సంజయ్‌గా కోరినట్లు వార్తలు వచ్చాయి. అయితే ఇప్పుడు తెలంగాణలో ఎన్నికలు సమీపిస్తుండటంతో మరోసారి నడ్డా ప్రస్తావనకు తీసుకురావడంతో సినిమా గురించి చర్చించినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా గతంలో ఆయన రజాకార్ల ఆగడాలపై దర్శకత్వం వహించిన 'రాజన్న' సినిమా గురించి ప్రస్తావన వచ్చిందని సమాచారం. తెలంగాణ చరిత్రతో ముడిపడిన అంశాలు, గతంలో హైదరాబాద్ రాష్ట్రంలో పేదలపై జరిగిన అరాచకాలు, దాష్టీకాలపై 'రజాకార్ ఫైల్స్'సినిమా తీసేందుకు బీజేపీ విశ్వప్రయత్నాలు చేస్తోందని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. బండి సంజయ్ ఇలా ప్రత్యేకంగా ఇంటికెళ్లి మరీ భేటీ కావడం ఇది రెండోసారి. దీంతో సినిమా గురించే అనే వార్తలకు మరింత బలం చేకూరినట్లయ్యింది.

**మరోసారి ఇలా..!**

ఇదిలా ఉంటే.. ఈ భేటీకి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియా కనిపించడంతో అప్పట్లో ఈ బండి సంజయే కదా.. 'ఆర్ఆర్ఆర్' మూవీ రిలీజ్ టైమ్‌లో హడావిడి చేసిందని గుర్తుకు తెచ్చుకుని మరీ విమర్శలు గుప్పిస్తున్నారు. అప్పట్లో సినిమాను, డైరెక్టర్ రాజమౌళిని విమర్శించారు. కాగా.. రాష్ట్రపతికోటాలో పెద్దల సభకు కేంద్రం రికమెండ్ చేయడంతో సోషల్ మీడియాలో రాజమౌళికి, ఆయన తండ్రికి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. అయితే.. బండిపై మాత్రం ఓ రేంజ్‌లో నెటిజన్లు, బీఆర్ఎస్ కార్యకర్తలు ట్రోల్ చేసిన విషయం తెలిసిందే. ఇప్పటికి రెండుసార్లు విజయేంద్రప్రసాద్‌తో ఇంటికెళ్లి మరీ భేటీ అయ్యారు.. అట్లుంటది మరి సినిమావోళ్లతోని అని నెటిజన్లు కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు.



## మునుగోడులో రూ.100కోట్లు ఖర్చు చేశామని బీజేపీ ఎమ్మెల్యే చెబుతుంటే.. ఈసీ, ఈడీ ఏం చేస్తున్నాయ్..? : కేటీఆర్



హైదరాబాద్, : ట్విట్టర్ వేదికపైగా ప్రధాని నరేంద్ర మోదీపై తెలంగాణ ఐటీ, పరిశ్రమల మంత్రి కల్వకుంట్ల తారకరామారావు విమర్శలు గుప్పించారు. మునుగోడు ఉప ఎన్నికల్లో బీజేపీ భారీగా డబ్బును ఖర్చు చేసిందని, రూ.100కోట్లు ఖర్చు చేసినట్లు బీజేపీ ఎమ్మెల్యే బహిరంగంగా చెప్పారని కేటీఆర్ పేర్కొన్నారు. బహిరంగంగానే బీజేపీ ఎమ్మెల్యే చెప్తుంటే.. ఎన్నికల కమిషన్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఏం చేస్తున్నాయని ప్రశ్నించారు. బీజేపీకి ఏమైనా నోటీసులు ఇస్తారా? విచారణ చేస్తారా ? అంటూ నిలదీశారు. ఇదిలా ఉండగా.. ఇటీవల బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి మార్పు నేపథ్యంలో బీజేపీ పార్టీలో అసంతృప్తులు వ్యక్తమైన విషయం తెలిసిందే. ఓ ఎమ్మెల్యే అధిష్ఠానంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే సమయంలో బీజేపీ అధిష్ఠానం తెలంగాణలో వెలగబెట్టిన నిర్వాకాలన్నీ బయటపెట్టారు. ఆయన పలువురు మీడియా ప్రతినిధులతో ఆఫ్ ది రికార్డుగా మాట్లాడిన ఓ ఆడియో క్లిప్ ఇప్పుడు వైరల్ అయ్యింది. అందులో బీజేపీ అధ్యక్షుడిగా కిషన్‌రెడ్డి నియామకం, అమిత్‌షా రాజకీయ చాణక్యంపై చేసిన వ్యాఖ్యలు సర్వత్రా చర్చనీయాంశమయ్యాయి. ఈ క్రమంలోనే ఓ యూజర్ ఎమ్మెల్యే ఆడియోను ట్వీట్ చేయగా.. కేటీఆర్ స్పందించారు.

# సుప్రీంకోర్టు తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటయ్ : ఉద్ధవ్ థాక్రే



మహారాష్ట్ర: రాజకీయాలు మరింత రసవత్తరంగా మారాయి. ఇప్పటికే శివసేన పార్టీలో చీలికల రెండు వర్గాలుగా వీడిపోయాయి. ఇటీవల రాజకీయ కురువృద్ధుడు, ఎన్సీపీ నేత శరద్ పవార్‌పై ఆయన అన్న కొడుకు తిరుగుబావుటా ఎగురవేసి.. బీజేపీతో జతకట్టి మంత్రివర్గంలో చేరారు. జులై 2న ఎన్డీయే ప్రభుత్వంలో ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణం చేశారు. అజిత్ పవార్‌కు 40 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉన్నది. మరో వైపు శివసేన చీలికల నేపథ్యంలో మహారాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ శివసేన రెబల్స్ ఎమ్మెల్యేలతో పాటు ఉద్ధవ్ వర్గానికి సైతం నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. సమాధానం ఇచ్చేందుకు 15 రోజులు గడువు ఇచ్చారు. ఓ వైపు ఎన్సీపీలో చీలికలు, మరో వైపు అసెంబ్లీ స్పీకర్ నోటీసుల నేపథ్యంలో రాజకీయాలు సర్వత్ర చర్చనీయాంశంగా మారాయి. ఈ క్రమంలో మాజీ మంత్రి ఉద్ధవ్ థాక్రే స్పందిస్తూ.. కొత్త గందరగోళాన్ని బీజేపీ ఎలా ఎదుర్కొంటుందో వేచి చూడాలన్నారు. నోటీసులపై స్పీకర్ ఎలాంటి చర్యలు తీసుకుంటారో చూడాలని, అనర్హత పిటిషన్‌ను పక్కనపెడితే సుప్రీంకోర్టు తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయన్నారు. విదర్భ ప్రాంతంలో రెండు రోజుల పర్యటన నేపథ్యంలో నాగ్‌పూర్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. జర్నలిస్టులు అడిగిన పలు ప్రశ్నలకు స్పందిస్తూ.. బీజేపీకి అనర్హతపై మాట్లాడే అర్హత లేదని తాను భావిస్తున్నానన్నారు. ఇదిలా ఉండగా.. వచ్చే ఏడాది లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలకు ముందు శివసేన కార్యకర్తల్లో మనోధైర్యం పెంచేందుకు ఆయన రెండు రోజులు పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం నాగ్‌పూర్‌కు చేరుకున్నారు. విదర్భ ప్రాంతంలోని యవత్మాల్, వాషిమ్, అమరావతి, అకోలా, నాగ్‌పూర్‌కు చెందిన పార్టీ క్యాడర్, మద్దతుదారులతో చర్చలు జరుపనున్నారు.



# కేంద్రం అసమర్ధ పాలనతోనే రైలు ప్రమాదాలు



రాజాపేట, జూలై 9: కేంద్ర ప్రభుత్వ అసమర్ధ పాలన తోనే రైలు ప్రమాదాలు జరుగుతున్నాయని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. బీజేపీకి దేశంలో ప్రతిపక్ష ప్రభుత్వాలను కూల్చేందుకు కనబరుస్తున్న ధ్యాస పాలనలో లేదన్నారు. బీజేపీ మతతత్వ పార్టీ అని బీఆర్ఎస్ లౌకికవాద పార్టీ అని ప్రజలందరూ గమనిస్తున్నారన్నారు. వరంగల్ సభలో ప్రధాని ఎటువంటి వరాలు ప్రకటించకపోగా, అభివృద్ధి చేస్తున్న తెలంగాణ ప్రభుత్వాన్ని తిట్టడమే లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. అంతర్జాతీయ స్థాయిలో క్రూడాయిల్ ధరలు తగ్గినా దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గకపోగా నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. సమావేశంలో జడ్పీటీసీ చామకూరగోపాల్‌గౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు నాగిర్తి రాజిరెడ్డి, నాయకులు చింతలపుడి వెంకటరాంరెడ్డి, పల్లె సంతోష్, సందెల భాస్కర్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, జశ్వంత్, ప్రభాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మూడోసారి కేసీఆర్‌ను సీఎం చేయాలి

ఆలేరు: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎసను గెలిపిం చి మూడోసారి కేసీఆర్‌ను సీఎం చేయాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సునీత పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలో జరిగిన బీఆర్ఎస్ పట్టణ విస్తృత స్థాయి సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై గ్రా మ గ్రామాన విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజలకు వివరించాలన్నారు. సమావేశంలో పార్టీ పట్టణ అ?ధ్యక్షుడు పుట్ట మల్లేశం, మునిసిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, వైస్‌చైర్మన్ మొరిగాడి మాధవి వెంకటేష్, కౌన్సిలర్లు, బేతి రాములు, రాయపురం నర్సింహులు, ఆత్మ చైర్మన్ జెల్లి నర్సింహులు, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ పోరెడ్డి శ్రీనివాస్, నాయకులు పత్తి వెంకటేశ్, పాశికంటి శ్రీనివాస్, కుండె సంపత్, పంతం కృష్ణ, ఆబెపు బాల స్వామి, ఎండి.రియాజ్, బొట్ల పరమేశ్వర్, చింతకింది మురళి, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమ నేత ఖాదర్ మృతి తీరని లోటు

తెలంగాణ మలివిడత ఉద్యమ నేత, ఇక్కుర్తి మాజీ సర్పంచ్ మహ్మద్ ఖాదర్ మృతి పార్టీకి తీరని లోటని ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలో నిర్వహించిన ఖాదర్ సంతాప సమావేశంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ శంకరయ్య, వైస్‌చైర్మన్ మాధవి, నాయకులు పాల్గొన్నారు.

## అమ్మకు బోనం అందరికీ ఆరోగ్యం



నిర్మల్ జిల్లా జూలై 9 : నిర్మల్ జిల్లా కేంద్రానికి ఇలవేల్పుగా భావించే బంగాల్పేట్ మహాలక్ష్మి అమ్మతోపాటు పలువాడలో కొలువుదీరిన అమ్మలకు నేడు బోనాలు సమర్పించడం తెలిసినదే. 400 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన నిర్మల్ లో తరతరాలుగా బోనాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. ఆషాడ మాసం వర్షాకాలం ఆరంభంలో అమ్మవార్లకు బోనాలు సమర్పిస్తే వ్యాధుల నుండి.విముక్తి దొరికి ఆరోగ్యం వస్తుందని నమ్మకం. ఈ బోనాల్లో పసుపు వేపాకు దారి పొడవునా చల్లుతారు



# 'లక్ష'ణంగా వదిలేశారు..

## నిరుపయోగంగా మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లు

## రోడ్డుపై అవస్థలుపడుతున్న చిరు వ్యాపారులు

కరీంనగర్ టౌన్, జూలై 9: కరీంనగర్ స్మార్ట్‌సిటీ ప్రాజెక్టులో భాగంగా వీధివ్యాపారుల కోసం లక్షలాది రూపాయలు వెచ్చించి పలు చోట్ల బల్దియా షాపింగ్ కాంప్లెక్స్‌లు నిర్మించారు. వ్యవసాయ మార్కెట్ ఆవరణలో, చైతన్యపురి, ఆదర్శనగర్, కలెక్టర్ కాంప్లెక్స్ పక్కన షెడ్ల నిర్మాణం చేపట్టి ఆర్భాటంగా ప్రారంభించారు. వాటిలో ఆదర్శనగర్ రైతుబజార్ మాత్రమే వినియోగంలో ఉంది. చైతన్యపురి, కలెక్టర్ కాంప్లెక్స్ సమీపంలో నిర్మించిన షెడ్లలో రైతులు, వ్యాపారులు కొద్దిరోజులు దుకాణాలను ఏర్పాటు చేసుకున్నారు. తర్వాత దుకాణాలను ఖాళీ చేసి రోడ్ల పక్కన అమ్మకాలు ప్రారంభించారు. దీంతో చైతన్యపురి, కలెక్టర్ కాంప్లెక్స్ సమీపంలోని షెడ్లు అలంకార ప్రాయంగా మిగిలాయి. వ్యవసాయ మార్కెట్‌లో కొంత మేరకు కూరగాయలు, పండ్లు విక్రయిస్తుండగా అనుకున్నట్లుగా అక్కడి షెడ్లు కూడా వినియోగంలోకి రాలేదు.

నిర్మాణాలు పూర్తయినా..

వీధి వ్యాపారుల కోసం జిల్లా ప్రభుత్వ ప్రధాన వైద్యశాల వెనక, పక్కన ఫుట్‌పాత్‌లపై ఉన్న దుకాణాలను తొలగించి 132 మడిగెలతో నగరపాలక సంస్థ షాపింగ్ కాంపెక్స్ నిర్మించింది. వాటిని వ్యాపారులకు కేటాయించక పోవడంతో నిరుపయోగంగానే మిగిలి పోయాయి. దీంతో ఒక్కొక్కరుగా ఆ ప్రాంతంలోని వీధివ్యాపారులు ఆ దుకాణాల ముందే ఫుట్‌పాత్‌పైనే చేసుకుంటున్నారు. మరోవైపు తాజాగా శాతవాహన యూనివర్శిటీ రోడ్డులో విద్యానగర్ మంచినీటి రిజర్వాయర్ నుంచి శాతవాహన యూనివర్సిటీ మొదటి ప్రధాన ద్వారం వరకు 25 షెడ్లను షాపింగ్ కాంప్లెక్స్‌ను నిర్మించింది. వీటిని గతనెలలో జిల్లా పర్యటకు వచ్చిన మంత్రి కేటీ రామారావు చేతుల మీదుగా ప్రారంభిస్తారని పనులను ఆఘమేఘాలతో పూర్తి చేయించారే తప్ప ప్రారంభోత్సవం చేయలేదు. పనులు పూర్తయి నెలరోజులు దాటిని వాటిని కూడా ఎవరికి కేటాయించడం లేదు. ఇక్కడ కూడా ఫుట్‌పాత్‌లపైనే వీధివ్యాపారులు కూరగాయలు, పండ్లు, ఇతర దుకాణాలను ఏర్పాటు చేసుకుంటున్నారు.

✓ త్వరగా కేటాయించాలంటున్న చిరు వ్యాపారులు

స్ట్రీట్ వెండర్స్ చట్టం ప్రకారం వీధి వ్యాపారులు, చిరు వ్యాపారులకు ప్రభుత్వమే స్థలాలను లేదా దుకాణాలను నామమాత్రపు అద్దెలతో కేటాయించి, గుర్తింపు కార్డులు ఇచ్చి, వడ్డీలేని రుణాల ద్వారా ఆర్థిక సహాయం అందించాల్సి ఉంటుంది. మున్సిపల్ పరిధిలోని వీధివ్యాపారులు తమకు చట్ట ప్రకారంగా హక్కులు, సౌకర్యాలు కల్పించాలంటూ నగరపాలక సంస్థ కార్యాలయ పరిధిలో ఆందోళనలు, ధర్నాలు చేశారు. దీంతో స్ట్రీట్ వెండర్స్ కమిటీలను మాత్రం ఏర్పాటు చేసి వారికి గుర్తింపు కార్డులు అందించి అధికారులు చేతులు దులుపుకున్నారు. నగరంలో రోడ్ల పక్కన, ఫుట్‌పాత్‌లపై ఆక్రమణల తొలగింపు మున్నాళ్ళ ముచ్చటగానే మారుతోంది. మరోవైపు చిరు వ్యాపారులు మున్సిపల్, పోలీసు అధికారులు తమ దుకాణాలను తరచూ తొలగించడంతో నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లక్షలాది రూపాయలతో నిర్మించిన మున్సిపల్ దుకాణ సముదాయాలు ఏళ్ల తరబడి ఖాళీగా ఉండడంతో వాటి అద్దె ద్వారా వచ్చే ఆదాయం రాకుండా పోతోంది.

కొందరు దుకాణాలను ఇప్పిస్తామంటూ అక్రమ దందాకు తెరలేపరనే ఆరోపణలుకూడా వినిపిస్తున్నవి. ఇటీవల నగరపాలక సంస్థ కార్యాలయంలో వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించిన మున్సిపల్, ఐటీశాఖ మంత్రి కేటీఆర్ నగర అభివృద్ధిపై సంతృప్తిని వ్యక్తం చేస్తూ అదనపు ఆదాయంపై కూడా దృష్టి సారించాలని సూచించారు. ఇప్పటికైనా మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ దుణాలను వెంటనే నిబంధనల మేరకు కేటాయించాలని చిరు వ్యాపారులు కోరుతున్నారు.

# చౌటుప్పల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో స్టాంప్‌లు మాయం

నల్లగొండ, జూలై 9: యాదాద్రి జిల్లా చౌటుప్పల్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో స్పెషల్ అడ్‌హెసివ్(అతికించే) స్టాంప్‌లు, టికెట్లను సంబంధిత కా ర్యాలయంలోని ఓ ఉద్యోగి మాయం చేసి విక్రయించడమేగాక, ప్రభుత్వ సొమ్మును జేబులో వేసుకున్నాడు. గత నెలలో జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగుచూడగా, శాఖలో చర్చనీయాంశంగా మా రింది. మోత్కూరు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఒకేరోజు పదుల కొద్దీ డాక్యుమెంట్లను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసిన ఘటన మరువకముందే చౌటుప్ప ల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో స్పెషల్ అడ్‌హెసి వ్ స్టాంపుల మాయం వెలుగుచూసింది. రూ.20, రూ.50లు, రూ.100కు సంబంధించిన టికెట్లను మా యం చేసిన సిబ్బంది వాటిని అక్రమంగా విక్రయించాడు. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో పనిచేసే అధికారి దీన్ని ఎందుకు గుర్తించలేదనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రతీ రోజు కిందిస్థాయి ఉద్యోగులు ఏం పనిచేస్తున్నారు? ఎన్ని డాక్యుమెంట్లు వచ్చాయి? దీంతో శాఖకు వచ్చిన డబ్బు చలాన్ల రూపంలో ప్రభుత్వ ఖజానాలో జమ అయిందో లేదో పరిశీలించి నల్లగొండలోని ఉమ్మడి జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయానికి నివేదిక పంపాలి. అయితే నిత్యం నివేదిక ఇస్తున్న అధికారి దీన్ని పసిగట్టలేదా? అనే అనుమానాలను శాఖ ఉ ద్యోగులే వ్యక్తం చేస్తున్నారు.

నల్లగొండలో ఆన్‌లైన్‌లో పరిశీలనతో వెలుగులోకి

ఉమ్మడి జిల్లాలోని 15 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పనితీరును ఎప్పటికప్పుడు నల్లగొండ జిల్లా లోని జిల్లా కేంద్రంలోని రిజిస్ట్రార్ కార్యాలయంలో నిత్యం పరిశీలిస్తుంటారు. గతంలో మోత్కూరులో అక్రమంగా డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ చేసిన విషయం ఉమ్మడి జిల్లా రిజిస్ట్రార్ ప్రవీణ్‌కుమార్ పరిశీలనతోనే వెలుగులోకి రావడంతో ఆ డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయడమే గాక, సంబంధిత ఉ ద్యోగిని సస్పెండ్ చేశారు. చౌటుప్పల్‌లో స్టాంపుల విషయంలో అక్రమాలు సైతం రిజిస్ట్రార్ ఆన్‌లైన్ పరిశీలనతో వెలుగులోకి వచ్చింది. ఒకేరోజు రూ.2లక్షలకు పైగా విలువైన అడ్‌హెసివ్ స్టాంపుల వివరాలను ఆన్‌లైన్‌లో చూ పించకపోవడంతో జిల్లా అధికారులకు అనుమానం వచ్చింది. దీంతో అధికారులు చౌటుప్పల్‌లోని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లి పరిశీలించగా, సంబంధిత ఉద్యోగి వివరాలు చెప్పకపోవడంతోపాటు స్టాంప్‌ల స్టాక్‌ను చూపించలేదు. దీంతో పూర్తిస్థాయి విచారణ నిర్వహించడంతో అసలు బాగోతం బయటపడిం ది. ఈ స్టాంపులు ప్రధానంగా బ్యాంక్ రుణాలు, చిట్‌ఫండ్ సంస్థలకు, ఇతర అవసరాలకు వినియోగిస్తారు. స్టాక్‌ను విక్రయించి సొమ్ము చేసుకున్న ఉ ద్యోగి, వాటిని ఎవరో ఎత్తుకెళ్లారని తొలుత బుకాయించినట్లు సమాచారం. సంబంధిత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ అధికారి సైతం నివేదికను అడ్డగోలుగా పంపించి తప్పించుకునే ప్రయత్నం చేసినట్టు తెలుస్తోంది. దీనిపై



విచారణ జరుగుతున్న సమయంలోనే సంబంధిత ఉద్యోగి తిరిగి ఆ డబ్బును ప్రభుత్వ ఖజానాలో జమ చేయడం గమనార్హం. ఉన్నతాధికారులు నివేదిక అడిగితే ఆలస్యంగా ఇచ్చినట్టు సమాచారం.

రామన్నపేటకు డిప్యుటేషన్‌పై షర్రాఫ్

చౌటుప్పల్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో అడ్‌హెసివ్ స్టాంపుల మాయం విషయంలో చిక్కుకు న్న షర్రాఫ్ (స్టాంపులు విక్రయించే పోస్టు) ఉద్యోగిని రామన్నపేట సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయానికి డిప్యుటేషన్‌పై బదిలీ చేశారు. స్టాంపుల మాయం పై విచారణ కొనసాగుతున్న సమయంలోనే చౌ టుప్పల్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ అధికారులు, ఉద్యోగులు తప్పును కప్పిపుచ్చుకునేందుకు షర్రాఫతో డబ్బు కట్టించారా? లేక దీనిలో భాగస్వామ్యమైనవారు చెల్లించారా అనేది పూర్తిస్థాయిలో విచారణలో తేలే అవకాశం ఉంది.ఇదిలా ఉ ండగా, అక్రమాలకు పాల్పడిన ఉ ద్యోగిని డిప్యుటేషన్‌పై బదిలీ చేయడంతో విషయం మరుగుపడిపోయిందని చౌటుప్పల్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో జోరుగా చర్చ సాగుతోంది. ఈ అక్రమాల వెనుక షర్రాఫ్ ఒక్కడేనా? ఉమ్మడి జిల్లా స్టాంపులు, రిజిస్ట్రేషన్ అధికారులకు తెలియకుండానే వాటిని విక్రయించాడా, తప్పును కప్పిపుచ్చుకునేందుకు డబ్బును సర్దుబాటుచేసి అక్రమాలు జరగలేదన్నట్టు మిన్నకుండడంపై రిజిస్ట్రేషన్లశాఖ ఉన్నతాధికారులు పూర్తిస్థాయి విచారణ చేస్తేనే బయటపడనుంది.

స్టాంపుల విషయం దృష్టికి వచ్చింది : ప్రవీణ్‌కుమార్, ఉమ్మడి నల్లగొండ జిల్లా రిజిస్ట్రార్

చౌటుప్పల్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో అడ్‌హెసివ్ స్టాంపుల మాయం విషయం మా దృష్టికి వచ్చింది. దీనిపై చౌటుప్పల్ కార్యాలయాన్ని సందర్శించి పరిశీలించా. అక్కడి సబ్ రిజిస్ట్రార్, షర్రాఫ్ చేసిన పొరపాట్లను గుర్తించి శాఖకు నివేదిక అందించా. సంబంధిత ఉద్యోగిపై ప్రాథమిక విచారణ అనంతరం రామన్నపేట సబ్ రిజిస్ట్రార్‌కు డిప్యుటేషన్‌పై బదిలీచేశాం. పూర్తిస్థాయి విచారణ నిర్వహించి బాధ్యులపై చర్యలు తీసుకుంటాం.

# యాదాద్రికి ఎంఎంటీఎస్

యాదాద్రి, జూలై 9 : హైదరాబా ద్ మహానగరం నుంచి యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి చెంతకు ఇకనుంచి 40నిమిషాల్లోనే చేరుకోవచ్చు. హైదరాబాద్ నుంచి యాదాద్రి రైల్వే స్టేషన్ వరకు ఎంఎంటీఎస్ సేవలు అందుబాటులోకి వస్తే నగరం నుంచి కేవలం 40నుంచి 45నిమిషాల్లోనే భక్తు లు లక్ష్మీనరసింహస్వామివారి చెంతకు చేరుకోనున్నా రు. ప్రస్తుతం రోడ్డు మార్గంలోనే భక్తులు గుట్టకు వస్తున్నారు. నగరంలో ట్రాఫిక్ సమస్య కారణంగా గం టన్నర పాటు నగరం దాటేందుకు సమయం పడుతోంది. అదేవిధంగా బస్సుల్లో, ప్రైవేట్ వాహనాల్లో అధి క మొత్తం చార్జీ వసూలు చేస్తున్నారు. ఎంఎంటీఎస్ అందుబాటులోకి వస్తే నగరవాసులు ట్రాఫిక్ సమస్య లేకుండా యాదగిరిగుట్టకు చేరుకోవడంతోపాటు ప్ర యాణ ఖర్చు భారీగా తగ్గనుంది. యాదాద్రి రైల్వే స్టేషన్ నుంచి ప్రధానాలయం మూడు నుంచి నాలుగు కి లోమీటర్ల దూరంలో ఉంటుంది. రైల్వేస్టేషన్ నుంచి ఎంఎంటీఎస్ సర్వీసులకు అనుసంధానంగా ఆర్టీసీ బస్సులు నడపనున్నారు. వీటితో పాటు గుట్టకు చేరుకునేందుకు ఆటోలు అందుబాటులోకి ఉండనున్నాయి.

కేంద్రం చొరవతో ఎంఎంటీఎసకు మోక్షం

దైవదర్శనానికి వచ్చే భక్తులకు మల్టీ మోడల్ రైల్వే సిస్టం(ఎంఎంటీఎస్) సేవలు కొద్దికాలంలో అందుబాటులోకి రానున్నాయి. ఎంఎంటీఎస్ సేవల విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం తరపున వాటా కింద ఒక్కరూపాయి కూడా నిధులు మంజూరు చేయకపోవడంతో ఇప్పటి వరకు ఈ ప్రాజెక్టులో తీవ్ర జాప్యం చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ నుంచి యాదాద్రిభువనగిరి జిల్లా రాయిగిరి రైల్వేస్టేషన్ వరకు విస్తరించనున్నట్టు, అందుకయ్యే ఖర్చు మొత్తం కేంద్ర ప్రభుత్వమే భరిస్తుందని ప్రకటించింది. కేంద్రం ప్రకటనతో ఎంఎంటీఎస్ సేవలపై ఆరేళ్లుగా ఉన్న గ్రహణం వీడనుంది. హైదరాబాద్ నగర వాసులకు ఆర్టీసీ బస్సుల మాదిరిగానే రైల్వేశాఖ సబ్‌అర్బన్ సర్వీసులు అందించాలని నిర్ణయించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ప్రజారవాణా వ్యవస్థను మెరుగుపరిచేందుకు రైల్వేశాఖ ద్వారా (ఎంఎంటీఎస్) సేవలు మొట్టమొదట 2003లో ప్రారంభమయ్యాయి. పెరుగుతున్న రద్దీ దృష్ట్యా ఈ సర్వీసులను ప్రభుత్వాలు పలు ప్రాంతాలకు విస్తరించాయి. తెలంగాణ తిరుపతిగా, అంతర్జాతీయ ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయం కొత్తరూపు దిద్దుకుంది. దేశంలోని నారసింహ క్షేత్రాల్లో అత్యంత ప్రాశస్త్యమైన దివ్యక్షేత్రం యాదగిరిగుట్ట సందర్శనకు దేశ, విదేశాల నుంచి నిత్యం వేలాది మం ది యాత్రికులు వస్తుంటారు. హైదరాబాద్ నగరానికి ప్రపంచ, దేశ నలుమూలల నుంచి విమాన, రైల్వే, రోడ్డు ప్రయాణానికి మెరుగైన సౌకర్యాలు ఉన్నాయి. అయితే హైదరాబాద్ నగరానికి కేవలం 50కిలోమీటర్ల దూరంలో తిరుమలస్థాయిలో అభివృద్ధి చెందుతున్న లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి మాత్రం ప్రజారవా ణా సదుపాయాలు అంతంతంగానే ఉన్నాయి. కృష్ణరా తి శిలా కట్టడంగా ఖ్యాతిపొందిన యాదగిరిగుట్ట చెం తకు మెరుగైన ప్రయాణ సౌకర్యాలు అభివృద్ధి చేసేందు కు ఎంఎంటీఎస్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. 2015-16లో జాయింట్‌వెంచర్‌గా రైల్వేశాఖకు ప్రతిపాదనలు చేయడంతో కేంద్ర ప్రభు త్వం సానుకూలంగా స్పందించింది. నిర్మాణ వ్యయం లో రెండొంతులు రాష్ట్ర ప్రభుత్వం, ఒక వంతు కేంద్ర ప్రభుత్వం భరించే ప్రాతిపదికన 2016-17 ఆర్థిక సంవత్సరంలో యాదగిరిగుట్టకు ఎంఎంటీఎస్ మార్గం మం జూరుకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. మొత్తం రూ.330కోట్లతో చేపట్టనున్న పనులకు రూ. 274.67కోట్లు రాష్ట్ర ప్రభుత్వం వాటా, రూ.137.33 కోట్లు కేంద్ర ప్రభుత్వం భరించాల్సి ఉంటుంది. ఈ మేరకు సర్వే, ఇతర అంచనా వ్యయాలను రూపొందించడానికి రూ.20కోట్లను కేంద్రం మంజూరు చేసింది. ఎంఎంటీఎస్ రెండోదశ పనులను పర్యవేక్షిస్తున్న రైల్వే వికాస్ నిగమ్ అందుకు టెండర్లు పిలిచింది. అయితే నిర్మాణ వ్యయంలో సింహభాగం భరించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదు. దీంతో కేంద్ర ప్రభుత్వం సర్వే నిధులు మినహా, ఇతరత్రా నిధుల కేటాయింపునకు ముందుకు రాకపోవడం, రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం కొరవడటంతో రైల్వే వికాస్ నిగమ్ పిలిచిన టెండర్లను రద్దు చేసుకుంది.

# రాయరావు చెరువులో బోటింగ్ షికారు ఎప్పుడో?

## పర్యాటక ప్రాంతంగా ఏర్పాటు చేయాలని వేడుకోలు

నర్సాపూర్, జూలై 9: హైదరాబాద్–మెదక్ జాతీయ రహదారికి అతి సమీపంలో, అటవీ ప్రాంతానికి ఆనుకుని ఉన్న నర్సాపూర్ రాయరావు చెరువులో బోటింగ్ ఏర్పాటుచేసి పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని ఉమ్మడి రాష్ట్రం నుంచి ఇక్కడి ప్రజాప్రతినిధులు హామీలు ఇస్తున్నారు. కానీ ఆ హామీలు అమలుకు నోచుకోవడం లేదు. తెలంగాణ ఏర్పడ్డాక చెరువుకట్టను సుందరీకరణ చేయడంతో పాటు సమీపంలోనే అటవీశాఖ ఆధ్వర్యంలో అర్బన్‌పార్కు ఏర్పాటు చేయడంతో పర్యాటకుల తాకిడి పెరిగింది. ఇప్పటికైనా బోటింగ్ ఏర్పాటుచేస్తే ఈ ప్రాంతం పర్యాటకంగా అభివృద్ధి చెందుతుందన్న ఆశతో ప్రజలు ఎదురు చూస్తున్నారు. కాగా ఈ మధ్య రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా చెరువుల పండుగ సందర్భంగా రాయరావు చెరువు వద్ద నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్‌లు మరోసారి బోటింగ్ ఏర్పాటుపై హామీ ఇవ్వడంతో ఇక్కడి వారి ఆశలు చిగురించాయి. జిల్లాలోనే అత్యధిక సాగు విస్తీర్ణమున్న ఈ చెరువు 600 ఎకరాల ఆయకట్టు ఉండగా.. 148 ఎకరాల్లో చెరువు విస్తరించి ఉన్నది. ఈ చెరువులో నీరు ఎప్పుడూ ఉండడం వల్ల పట్టణంలో భూగర్భ జలాలు పెరిగేందుకు ఎంతగానో దోహదపడుతుందని చెప్పవచ్చు. జాతీయ రహదారికి దగ్గరగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్ ప్రాంతానికి సమీపంలో నర్సాపూర్ పట్టణం ఉండటంతో పాటు అటవీ ప్రాంతానికి ఆనుకుని ఈ చెరువుకు పర్యాటకులు బాగానే వస్తుంటారు. బోటింగ్ ఏర్పాటుచేస్తే పర్యాటకుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నదని స్థానికులు కోరుతున్నారు.

## తమ పిల్లలతో తల్లితండ్రులు పిల్లల యోగ క్షేమాలు తెలుసుకోని....



దస్తురాబాద్, జూలై 9 : తల్లిదండ్రులు, పిల్లల అనుబంధం గురించి ఎంత చెప్పిన తక్కువే అవుతుంది. రోజులు గడిచి, తమ తల్లితండ్రులు వచ్చే వేళ.. వారి ఆనందానికి హద్దంటూ ఏమి ఉండదు కదా.. అలాంటి సన్నివేశాలే మండల కేంద్రంలోని కస్తూరి భా గాంధీ బాలికల విద్యాలయంలో ఆదివారం కనిపించింది. మాసంలో రెండో ఆదివారం మాత్రమే తల్లిదండ్రులకు అనుమతి ఉండడంతో కేజీబీవీ పాఠశాల ప్రాంగణమంతా ఇలా సందడిగా కన్పించింది. రెండవ ఆదివారం వచ్చిందంటే చాలు మండల కేంద్రంలోని కేజీబీవీ విద్యార్థుల తల్లిదండ్రులతో సందడి వాతావరణం ఏర్పాడుతుంది. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాల ఆలయంలో జిల్లా లోని పలు గ్రామాల నుండి వివిధ తరగతులలో చదువుతున్న విద్యార్థులను తమ తల్లి దండ్రులు తమ వెంట ఇంటి వద్ద వివిధ రకాల వంటలు చేసుకోని తమ పిల్లలకు తినిపిస్తూ విద్యార్థులతో ఆహ్లాదకరంగా గడుపు మంచి చెడులను తెలుసుకున్నారు. తమ పిల్లలు చక్కగా చదువుకోవాలని తమ పిల్లలకు సూచనలను చేశారు. పాఠశాల ఆవరణలో పిల్లల వద్ద గడిపి ఉత్సహంగా ఇంటికి తిరిగి వెళ్లారు. పిల్లలతో గడిపిన క్షణాలను గుర్తు చేసుకుంటూ తమ సంతోషాన్ని తల్లిదండ్రులు వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్‌లో గ్రూపుల గోల

నల్లగొండ: కర్ణాటకలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఆ ఊపుతో రాష్ట్ర కాంగ్రెసలో సమరోత్సాహం నెలకొంది. అంతకుముందు బీఆర్ఎస్, బీజేపీ మధ్యే పోటీ అనే విధంగా రాజకీయ పరిస్థితులు ఉండేవి. కర్ణాటక విజయం అనంతరం రాష్ట్రంతోపాటు ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనూ కాంగ్రెస్ ఒక్కసారిగా ముందుకు దూసుకువచ్చింది. ఈ నేపథ్యంలో ఉమ్మడి జిల్లాలో మళ్లీ గ్రూపుల గోల మొదలైంది. అన్ని నియోజకవర్గాల్లో నాయకుల మధ్య కోల్డ్‌వార్ కొనసాగుతోంది. ఒక్కో నియోజకవర్గంలో వర్గ విబేధాలు బయటపడుతున్నాయి. నాయకులు అనుసరిస్తున్న తీరుతో క్యాడర్ గందరగోళంలో పడిపోయి నైరాశ్యానికి గురవుతోంది. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో నల్లగొండ గడియారం సెంటర్‌లో నిరుద్యోగ సభ జరిగినప్పుడు జిల్లాకు చెందిన అగ్రనాయకులంతా ఐక్యత ప్రదర్శించారు. ఇటీవల సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఉమ్మడి జిల్లాలో పాదయాత్ర నిర్వహించిన సందర్భంలో పలుచోట్ల నాయకుల మధ్య విభేదాలు బట్టబయలయ్యాయి. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీలో గొడవలు చూసి ఆ పార్టీ శ్రేణులు నిరుత్సాహానికి గురవుతున్నాయి. మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్య విభేదాలు తీవ్ర స్థాయికి చేరాయి. మునుగోడు నియోజకవర్గ నాయకులు చలమల్ల కృష్ణారెడ్డికి సంబంధించిన వ్యక్తులకే అన్ని మండలాల అధ్యక్షులతో పాటు ఆయా కమిటీల్లో పదవులు కట్టబెట్టడంపై పాల్వాయి స్రవంతి ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ఆమె తన అనుచరులతో గాంధీ భవన్‌లోకి చొచ్చుకుని వెళ్లడమేగాక పెద్దఎత్తున నిరసన వ్యక్తం చేశారు. చలమల్ల కృష్ణారెడ్డికి అనుకూలమైన వారికి పదవులు కట్టబెడితే తనను నమ్ముకున్న క్యాడర్‌కు ఏం సమాధానం చెప్పాలని ఆమె ప్రశ్నించారు. నియోజకవర్గంలో నియమించిన కమిటీలన్నింటినీ రద్దు చేయాలని స్రవంతితో పాటు పార్టీ అధికార ప్రతినిధి పున్న కైలాష్ నేత డిమాండ్ చేశారు. దీంతో నియోజకవర్గంలో రోజురోజుకూ కాంగ్రెస్‌లో వర్గపోరు ముదురుతోంది. ఆదివారం కైలాష్ వర్గీయులు చలమల్ల ఫ్లెక్సీకి శవయాత్ర నిర్వహించగా, చలమల్ల వర్గీయులు అడ్డుకోవడంతో ఇరువర్గాల మధ్య తోపులాట చోటు చేసుకుంది. పోలీసులు రంగప్రవేశం చేసి ఇరువర్గాలను చెదరగొట్టారు.



**దేవరకొండలో వర్గ పోరు**

దేవరకొండ నియోజకవర్గంలో వర్గ పోరు ఆ పార్టీ అధిష్ఠానానికి తల నొప్పిగా మారింది. ఎన్నికలకు సమయం ఉన్నప్పటికీ నియోజకవర్గంలో అప్పుడే టికెట్ల లొల్లి ప్రారంభమైంది. నేతల మధ్య విభేదాలు, ఇటీవల భట్టి పాదయాత్ర సందర్భంగా బయటపడ్డాయి. మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్‌తో పాటు నేనావత్ కిషన్‌నాయక్, రవినాయక్, కేతావత్ బిల్యానాయక్ అనుచరులు భట్టి పాదయాత్రలో ఒకరిపై ఒకరు దాడి చేసుకునే వరకు వెళ్లారు. కొండమల్లేపల్లిలో తన పేరును ప్రస్తావించలేదని భట్టి సమక్షంలోనే బాలునాయక్ చేతిలో మైకును కిషన్ నాయక్ లాక్కోవడం చర్చనీయాంశంగా మారంది. అంతకుముందు నేరేడుగొమ్ము మండలంలో బాలునాయక్ వర్గానికి, రవినాయక్ వర్గానికి మధ్య తోపులాట జరిగింది.

**నకిరేకల్‌లో బల నిరూపణ కోసం**

నకిరేకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు మూడు వర్గాలుగా చీలారు. భువనగిరి పార్లమెంట్ సభ్యుడు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అనుచరుడు, డీసీసీ మాజీ ఆర్గనైజింగ్ కార్యదర్శి దైద రవీందర్ పార్టీ కార్యక్రమాలను సొంతంగా నిర్వహిస్తుండగా, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి అనుచరుడు కొండేటి మల్లయ్య నకిరేకల్‌లో మకాం వేసి ప్రత్యేకంగా పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సూర్యాపేట మాజీ ఎమ్మెల్యే వేదాసు వెంకయ్య సైతం నకిరేకల్ నియోజకవర్గంలో కార్యక్రమాలు ప్రారంభించారు. సీఎల్పీ నేత భట్టి పాదయాత్రలో ఈ ముగ్గురు నాయకులు ఎవరికి వారు బలనిరూపణ కోసం జనసమీకరణ చేశారు. దీంతో వర్గ విభేదాలు తీవ్రరూపం దాలుస్తున్నాయి.

**భువనగిరిలో ఎవరికి వారే**

భువనగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో ఆధిపత్య ధోరణి కనిపిస్తోంది. పార్టీ జిల్లా అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఓ వైపు పార్టీ కార్యక్రమాలను పెద్దఎత్తున నిర్వహిస్తుండగా, ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అనుచరుడు, మార్కెట్‌కమిటీ మాజీ చైర్మన్ పోత్నక్ ప్రమోద్‌కుమార్ ప్రత్యేకంగా పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇక్కడ రెడ్డి సామాజికవర్గం, బీసీ సామాజిక వర్గాల మధ్య విభేదాలు పొడచూపుతున్నాయి. బీసీ సామాజికవర్గ నాయకులు ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించడం విశేషం. ఇటీవల రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు వేర్వేరుగా నిర్వహించారు.

**నల్లగొండ, సాగర్, హుజూర్‌నగర్, కోదాడలో**

నల్లగొండ, సాగర్, హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల్లో టికెట్ కోసం పోటీ పడే నాయకులు పెద్దగా లేరు. ప్రస్తుతం భువనగిరి ఎంపీగా ఉన్న కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నల్లగొండ నియోజకవర్గం నుంచి నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. ఆయన్ను కాదని టికెట్ ఎవ్వరికీ ఇచ్చే పరిస్థితి లేదు. ఇప్పటికే నల్లగొండ నుంచి పోటీ చేస్తానని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రకటించారు. తొలుత కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వర్గంలో ఉన్న దుబ్బాక నర్సింహారెడ్డి ఒంటరిగా తరచూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆయన టికెట్ ఆశిస్తున్నా, వెంకట్‌రెడ్డి రంగంలో ఉంటే ఆయనకు టికెట్ రావడం కష్టమే. సాగర్ నియోజకవర్గంలో జానారెడ్డికి, హుజూర్‌నగర్‌లో ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి టికెట్లు ఖరారు అనేది స్పష్టం. ఈ ఇద్దరి నేతలకు ఆ నియోజకవర్గాల్లో ఎదురులేదు. కోదాడ నియోజకవర్గంలో ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సతీమణి పోటీ చేస్తారని ఇప్పటికే రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఆమె పెద్దఎత్తున కోదాడ నియోజకవర్గంలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో విబేధాలు లేవు.

**దారితెన్నులేని తుంగతుర్తి**

తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి దారితెన్ను లేకుండాపోయింది. కాంగ్రెసకు ఇన్‌చార్జులు, బాధ్యులు ఎవ్వరూ లేకపోవడం గమనార్హం. గత ఎన్నికల్లో పోటీ చేసిన అద్దంకి దయాకర్ నియోజకవర్గానికే రావడం లేదని ఆ పార్టీ కార్యకర్తలే బాహాటంగా పేర్కొంటున్నారు. అప్పుడప్పుడు ఎస్సీ సెల్ చైర్మన్ ప్రీతం, వడ్డెపల్లి రవి, జ్ఞానసుందర్ నియోజకవర్గానికి వచ్చిపోతున్నారు. ఎవ్వరూ పూర్తిస్థాయిలో క్యాడర్‌కు అందుబాటులో ఉండటం లేదని కిందిస్థాయి నాయకులు పేర్కొంటున్నారు.

**మిర్యాలగూడ నియోజకవర్గంలో**

మిర్యాలగూడ నియోజకవర్గంలో కాంగ్రెస్ నుంచి మాజీ మంత్రి కుందూరు జానారెడ్డితో పాటు ఆయన కుమారుడు రఘువీర్‌రెడ్డి, డీసీసీ అ?ధ్యక్షుడు శంకర్‌నాయక్, బత్తుల లక్ష్మారెడ్డి, అలుగుబెల్లి అమరేందర్‌రెడ్డి ఎవ్వరికి వారుగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. లక్ష్మారెడ్డి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండగా, శంకర్‌నాయక్ డీసీసీ అధ్యక్షుడి హోదాలో కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. గతంలో పీఆర్పీ నుంచి పోటీ చేసి ఓడిన అమరేందర్‌రెడ్డి సొంతంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

**సూర్యాపేటలో వర్గపోరు**

సూర్యాపేట నియోజకవర్గంలో వర్గపోరు తీవ్ర స్థాయిలో ఉంది. ఇటీవల భట్టి పాదయాత్ర సందర్భంగా దామోదర్‌రెడ్డి వర్గీయులు, పీసీసీ ప్రధాన కార్యదర్శి పటేల్ రమేషరెడ్డి వర్గీయులు పరస్పరం దాడులకు సైతం దిగారు. సూర్యాపేట జిల్లాలోకి భట్టి పాదయాత్ర ప్రవేశించిన నేపథ్యంలో కుసుమవారి గూడెంలో ఇరువర్గాలు ఘర్షణపడ్డాయి. ఆ మరుసటి రోజే మాజీ ఎమ్మెల్యే ఎడ్ల గోపయ్య విగ్రహం వద్ద పరస్పరం దాడులకు దిగారు. గత ఎన్నికల్లో టికెట్ కోసం దామోదర్‌రెడ్డి, రమేషరెడ్డి పోటీ పడడంతో అప్పట్లో దామోదర్‌రెడ్డికే టికెట్ దక్కింది. అప్పటి నుంచి వీరి మధ్య విభేదాలు కొనసాగుతూనే ఉన్నాయి.

**ఆలేరులో అయోమయం**

ఆలేరు నియోజకవర్గంలో నేతల మధ్య సఖ్యత లేక కార్యకర్తలు గందరగోళంలో పడ్డారు. భట్టి విక్రమార్క పాదయాత్ర సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, కల్లూరి రాంచంద్రారెడ్డి, బీర్ల ఐలయ్య వర్గాల మధ్య విభేదాలు బయటపడ్డాయి. ఆలేరు మాజీ ఎమ్మెల్యే కుడుదుల నగేష్ తన వర్గాన్ని కాపాడుకునే పనిలో నిమగ్నమయ్యారు. ఐలయ్యకు వ్యతిరేకంగా కల్లూరి రామచంద్రారెడ్డి, కె.నగేష్, ఛండ్రు శోభారాణి, జనగామా ఉపేందర్‌రెడ్డి, సంజీవరెడ్డి, వీరారెడ్డి ప్రత్యేకంగా సమావేశం కావడం క్యాడర్‌లో గందరగోళం నెలకొంది.

# ఆర్థిక చేయూత.. అర్హులకు అందేనా?

## తొలి విడత లబ్ధిదారుల ఎంపికకు కసరత్తు

సిరిసిల్ల: కుల వృత్తులకు ఆర్థిక చేయూతను ఇచ్చేందుకు తాజాగా ప్రభుత్వం బీసీ వర్గాలకు రూ.లక్ష రుణ సాయం పథకం తీసుకొచ్చింది. గత నెల 20 వరకు అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. పరిశీలించిన అనంతరం లబ్ధిదారుల ఎంపికకు కసరత్తుచేపట్టారు. ప్రభుత్వం ఇప్పటికే లాంఛనంగా పథకాన్ని కూడా ప్రారంభించింది. మొదటి దఫాగా నియోజకవర్గానికి 50 మంది లబ్ధిదారులకు యూనిట్లు అందించడానికి రూ.50 లక్షల నిధులను బీసీ కార్పొరేషన్‌కు విడుదల చేసింది. ఎవరిని వరిస్తుందో? ఎవరు అదృష్టవంతులో? అనే ఆసక్తి మొదలైంది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రధానంగా సిరిసిల్ల, వేములవాడ రెండు నియోజకవర్గాలు ఉన్నాయి. ఈ నియోజకవర్గాల మొదటి దఫా వచ్చిన వంద యూనిట్లలో ఇప్పటికే పది యూనిట్లను పంపిణీ చేశారు. మిగిలిన 90 యూనిట్ల ఎంపికకు సంబంధించిన దరఖాస్తుల పరిశీలన చివరి దశకు వచ్చింది. మంత్రులు, ఎమ్మెల్యేల పర్యవేక్షణ కూడా ఉండడంతో లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకతపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అధికార పార్టీ కార్యకర్తలు, నాయకులకే వర్తిస్తాయనే చర్చ కూడా మొదలైంది. మరోవైపు ప్రభుత్వం బీసీ కులవృత్తుల్లో 15 ఉప కులాలను మాత్రమే పరిగణలోకి తీసుకుంది. ఇతర కులాల నుంచి నిరసనలు వ్యక్తమయ్యాయి. వారికి కూడా అవకాశం కల్పిస్తామని హామీలు వచ్చినా దరఖాస్తుల పరిశీలనలో మాత్రం వాటిని పెండింగ్‌లోనే ఉంచారు. జిల్లాలో ప్రధానంగా ఎక్కువ సంఖ్యలో ఉన్న పద్మశాలీలు, ఇతర కులాలకు సంబంధించిన దరఖాస్తులు పెండింగ్‌లో ఉంచడంతో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది.

**జిల్లాలో 8214 మంది గుర్తింపు**

బీసీ కుల వృత్తిదారులకు పూర్తి రాయితీతో అందించే రూ.లక్ష ఆర్థిక సాయం కోసం 11273 మంది దరఖాస్తు చేసుకున్నారు. వచ్చిన దరఖాస్తులను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరుపుతున్నారు. శుక్రవారం వరకు 11,273 దరఖాస్తుల్లో 8214 మందిని అర్హులుగా గుర్తించారు. 544 దరఖాస్తులను తిరస్కరించారు. 2515 దరఖాస్తులు పెండింగ్‌లో ఉంచారు. జిల్లాలో 15 ఉపకులాల కంటే ఇతర ఉపకులాల నుంచి దరఖాస్తులు వచ్చాయి. వచ్చిన దరఖాస్తుల్లో రజక కులస్థుల నుంచి 2936 దరఖాస్తులు, కమ్మరి 403, కంసాలి 492, కంచర 20, కటిక 192, కుమ్మరి 1098, మంగళి 871, మ్యాదర 194, మేర 246, ఒడ్డెర 1367, పూసల 250, శాలివాహన 1, ఉప్పెర 3, వడ్రంగి 966, విశ్వబ్రాహ్మణ 105 మంది దరఖాస్తు చేసుకున్నారు. 15 ఉపకులాలకు సంబంధించి 9151 దరఖాస్తులు రాగా ఎంబీసీ 266 దరఖాస్తులు, ఇతర బీసీ కులాలకు సంబం?ధించి 1856 దరఖాస్తులు వచ్చాయి. ఇతర బీసీ కులాలకు సంబందించి ఎక్కువగా ఎంబీసీలో దాసరి కులస్థులు 17 మంది, దొమ్మర 31 మంది, గోత్రాల 23, పెద్దమ్మ వాళ్లు 49 మంది, వీరముష్టి, వీరబ్రహ్మేంద్రీయుల నుంచి 100 దరఖాస్తులు వచ్చాయి. ఇతర బీసీ వర్గాల నుంచి బెస్త 21, బట్రాజులు 19, బోయ 24, దూదెకుల 27, గంగపుత్ర 22, గౌడ్‌లు 130, కురుమ 33, ముదిరాజ్ 173, మున్నూరు కాపు 52, పద్మశాలీలు 1203 మంది, నీలకంఠ 23, యాదవ 50, వాల్మీకి బోయ 18తో పాటు ఇతర ఉపకులాల నుంచి కూడా రెండు, మూడు చొప్పున దరఖాస్తులు వచ్చాయి. ప్రభుత్వం ప్రకటించిన కులాల నుంచి కాకుండా ఇతర ఉపకులాల నుంచి వచ్చిన దరఖాస్తులు పెండింగ్‌లోనే పెట్టారు. ప్రభుత్వ నిర్ణయం కోసం ఎదురు చూస్తున్నారు. వచ్చిన దరఖాస్తుల పరిశీలన సమయంలో పైరవీలు కూడా కొనసాగాయనే ఆరోపణలు ఉన్నాయి.

**ఆరేళ్లుగా ఎదురు చూపులు**

బీసీ సామాజిక వర్గాల నుంచి ఉపాధి కోసం యువతీ, యువకులు వివిధ కేటగిరీల్లో దరఖాస్తు చేసుకొని ఆరేళ్లుగా ఎదురు చూస్తున్న సందర్భాలు ఉన్నాయి. గతంలో కేటగిరీ 1 కింద రూ.50 వేల నుంచి రూ.లక్ష, కేటగిరీ 2 కింద రూ.2లక్షల వరకు, కేటగిరీ 3 కింద రూ.2 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు రాయితీ రుణాలు ఇచ్చేవారు. గతంలో ప్రభుత్వం రాయితీ రుణాల కోసం భారీగా దరఖాస్తులు రాగా పూర్తి రాయితీతో రూ.50 వేల ఆర్థిక సాయాన్ని 1279 మంది లబ్ధిదారులకు రూ .6.39 కోట్ల వరకు అందించారు. మళ్లీ రుణాల కోసం ఎదురు చూస్తున్న క్రమంలో ప్రభుత్వం వంద శాతం రాయితీతో రూ.లక్ష అందించడానికి దరఖాస్తులు స్వీకరించారు.

జై భీమ్
మీరెంతో మీకంత – మేమెంతో మాకంత
రాష్ట్రాలలో ఉన్న OC వర్గాలు రిజర్వేషన్స్ వలన ఆ వర్గాలకు నష్టం జరుగుతోందని బాధపడుతున్నారు
అందువల్ల
అన్ని వర్గాలకు సమన్యాయం జరగాలంటే... అంబేడ్కర్ ప్రతిపాదించిన జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్స్ కల్పించి అన్ని కులాలను ABCD లుగా విభజించి సమన్యాయం చేయడానికి 75 సం.ల తరువాత మొట్టమొదటి సరిగా AP,TS లో ఉన్న 1,20,000 మంది PARS సభ్యులు మద్దతు ఇస్తున్నారు
మరి మీరు కూడా www.puleambedkarrajyadhikarasamithi.com వెబ్సైట్ ద్వారా మెంబర్ గా చేరి మద్దతు తెలుపగలరా ?
శివ భాగ్యరావు బహుజన్, IRS-vrs
నేషనల్ కన్వీనర్
పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)
జై పూలే జై భీమ్ జై బహుజన్ జై భారత్

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

**సోమవారం 10, జులై 2023**

# 'ఒకే పింఛన్' అమలు చేస్తారా?

వికలాంగులకు సామాజిక భద్రత సాధన కోసం ఈ నెల 10న ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద వేలాది మంది వికలాంగులు మహా ధర్నాకు సిద్ధమవుతున్నారు. జూన్ 1 నుండి జులై 9 వరకు కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు, గుజరాత్ నుండి త్రిపుర వరకు సామాజిక భద్రత, అంత్యోదయ కార్డులు, ఉపాధి హామీ చట్టంలో పని కల్పించాలని, దేశ వ్యాప్తంగా ఒకే పింఛన్ అమలు చేయాలని గ్రామ గ్రామాన కరపత్రాలు, పోస్టర్ల ద్వారా విస్తృతంగా ప్రచారం చేశారు. మండల, జిల్లా కేంద్రాల్లో సదస్సులు, సెమినార్లు, చర్చావేదికలు నిర్వహించి చలో ఢిల్లీకి సన్నద్ధమయ్యారు. వాస్తవానికి వికలాంగుల సమస్యలు పాలకులకు పట్టింపు లేదు. వారి సంఖ్యను కూడా తక్కువ చూపే ప్రయత్నం జరుగుతున్నది. దేశంలో 2011 జనాభా లెక్కల ప్రకారం (7 రకాల వైకల్యాల ప్రకారం) 2.68 కోట్ల మంది వికలాంగులున్నారు. వీరిలో పురుషులు 1.50 కోట్ల మంది, స్త్రీలు 1.18 కోట్ల మంది, గ్రామీణ ప్రాంతంలో 69.4 శాతం, పట్టణ ప్రాంతంలో 30.6 శాతం మంది నివసిస్తున్నారు. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం గుర్తించిన 21 రకాల వైకల్యాల ప్రకారం దేశ జనాభాలో 10 నుండి 15 శాతం మంది వికలాంగులు ఉంటారని అంచనా. కేంద్ర ప్రభుత్వ వికలాంగుల సాధికారత విభాగం వెల్లడించిన రిపోర్ట్ ప్రకారం 49.5 శాతం మంది ప్రభుత్వ పథకాలే పొందడం లేదు. ఐక్యరాజ్యసమితి హక్కుల ఒప్పందం ఆర్టికల్ 23 ప్రకారం వైకల్యంతో బాధపడుతున్న వికలాంగులు తమ కుటుంబ సభ్యులతో కలిసి జీవించే హక్కు, సమాజంలో గౌరవంగా అందరితో కలిసి జీవించే హక్కుతో పాటు స్వతహాగా నిర్ణయాలు తీసుకునే హక్కును కల్పించింది. సమాజంలో వికలాంగుల పట్ల వివక్షత, అవమానాలు, అన్యాయాలు కొనసాగుతున్నాయి. మహిళా వికలాంగులు, బాలికలు, మూగ చెవిటి, మానసిక, మహిళా వికలాంగులపై లైంగిక వేధింపులు, అఘాయిత్యాలు జరుగుతున్నాయి. అంగవైకల్యం కలిగిన వారికి సమాజంలో, ఇంట్లో సైతం గుర్తింపు లేదు. వికలాంగులను ఆదరించాల్సిన సమాజం చీదరించుకుంటుంటే...కన్నవారు సైతం కాదు పొమ్మని వెలివేస్తుంటే దిక్కుతోచని స్థితిలో అవమానాలతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. వీరికి మనోధైర్యం కల్పించేందుకుగాను సామాజిక భద్రత ప్రత్యేక చట్టం చేయాల్సిన అవసరం ఉన్నది.

ఐక్యరాజ్యసమితి హక్కుల ఒప్పందంపై కేంద్ర ప్రభుత్వం 2008లో సంతకం చేసింది. 1995 పిడబ్ల్యుడి చట్టం స్థానంలో వికలాంగులకు మారిన పరిస్థితుల నేపథ్యంలో నూతన చట్టం చేయాలని 2011 నుండి దేశవ్యాప్తంగా ఎన్పిఆర్డి నేతృత్వంలో అనేక ఉద్యమాలు జరిగాయి. పోరాటాల ద్వారా 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం వచ్చింది. చట్టం అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నాన్చుడు ధోరణి అనుసరిస్తున్నాయి. 2016 ఆర్పిడబ్ల్యుడి చట్టంలోని సెక్షన్ 89, సెక్షన్ 92, సెక్షన్ 93 లకు సవరణలు చేయాలని ప్రభుత్వం నిర్ణయిస్తే దానికి వ్యతిరేకంగా చేసిన పోరాటాల ద్వారా కేంద్రం వెనక్కు తగ్గింది. నేషనల్ ట్రస్ట్, మెంటల్ హెల్త్ కేర్ యాక్ట్, ఆటిజం చట్టం వంటివి మాత్రం అమలు చేయడం లేదు. నేషనల్ పాలసీ రూపొందించిన అమలుకు నోచుకోలేదు. కేంద్ర ప్రభుత్వ సర్వీస్ ఉద్యోగ నియామకాల్లో వికలాంగులకు మినహాయింపు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా ఉద్యమం చేసి ప్రభుత్వ నిర్ణయాన్ని తిప్పికొట్టడం జరిగింది. చట్టాల అమలును పర్యవేక్షించాల్సిన ఆర్పిడి చీఫ్ కమిషనర్, నేషనల్ ట్రస్ట్ కమిషనర్ పోస్టులు నేటికీ ఖాళీగా వున్నాయి. చట్టాల అమలు పట్ల పాలకులకు చిత్తశుద్ధి లేదనడానికి నిదర్శనమిది. వికలాంగులకు అంత్యోదయ కార్డులు జారీ చేయాలని చెప్పిన సుప్రీంకోర్టు ఉత్తర్వులను అమలు చేయాలని 2011లో రాజ్యసభలో బృందాకరత్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే 2012 నుండి దేశవ్యాప్తంగా కొన్ని రాష్ట్రాల్లో అంత్యోదయ కార్డులు పంపిణీ చేశారు. కానీ ఇప్పటికీ అనేక రాష్ట్రాల్లో వికలాంగులు అంత్యోదయ కార్డులకు నోచుకోలేదు.

వామపక్షాల పోరాట ఫలితంగా 2005లో తెచ్చిన ఉపాధి హామీ చట్టంలో వికలాంగులకు స్థానం లేదు. ఎన్నో రోజులుగా డిమాండ్ చేసినప్పటికీ కేంద్రం పట్టించుకోవడం లేదు. వికలాంగులకు ప్రత్యేక జాబ్‌కార్డులు జారీ చేయాలి. 200 రోజులు పని కల్పించి వేతనం రూ.600కు పెంచాలి. దేశవ్యాప్తంగా వికలాంగులకు ఒక్కొక్క రాష్ట్రంలో ఒక్కొక్క రకమైన పెన్షన్ స్కీమ్ అమలు అవుతుంది. రూ.300 నుంచి మొదలై రూ.3 వేల వరకు ఉంటున్నది. వీరు ఇంత తక్కువ నగదుతో కుటుంబాలను ఏ విధంగా పోషించుకుంటారు? ఒకే దేశం, ఒకే మతం, ఒకే భాష, ఒకే సంస్కృతి, ఒకే తిండి అంటూ గొప్పలు చెప్పుకుంటున్న కేంద్ర ప్రభుత్వానికి, దేశవ్యాప్తంగా వికలాంగులకు ఒకే పెన్షన్ అమలు చేస్తామని చెప్పే ధైర్యం ఉందా? ధరల పెరుగుదలకు అనుగుణంగా పెన్షన్ పెంచాలి. ఎలాంటి షరతులు, ఆదాయ పరిమితులు లేకుండా 40 శాతం వైకల్యం కలిగిన వికలాంగులకు పెన్షన్ మంజూరు చేయాలి. తీవ్ర వైకల్యం కలిగిన వికలాంగులకు వారి సహాయకులకు ప్రత్యేక అలవెన్స్ ఇవ్వాలి. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో మహిళా వికలాంగులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి. మహిళా వికలాంగులకు స్వయం ఉపాధి కోసం శిక్షణ ఇవ్వాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న నామినేటెడ్ పదవుల్లో వికలాంగులకు రిజర్వేషన్లు అమలు చేయాలి. కేంద్ర ప్రభుత్వరంగ సంస్థల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలి. ఈ హక్కుల సాధనకు వికలాంగులందరూ ఐక్యమవ్వాలి. సామాజిక భద్రత సాధించేందుకు పోరాడాలి.

# తెలుగు రాష్ట్రాల్లో బిజెపి రాజకీయ క్రీడ

గత పదిహేను రోజులుగా బిజెపి తెలుగు రాష్ట్రాలలో సాగించిన రాజకీయ విన్యాసాలు వాటికి పరాకాష్టగా ప్రధాని మోడీ పర్యటన, ఇందుకు సమాంతరంగా కొన్ని ప్రాంతీయ పార్టీల పిల్లిమొగ్గలు అవకాశవాదానికి అద్దం పడుతున్నాయి. ఎవరు ఎవరితో కలుస్తున్నారు, ఏ దిశలో పయనిస్తున్నారు అనేదానిపై భిన్న సంకేతాలిస్తూ ప్రజలలో గందరగోళం పెంచుతున్నాయి. ఇదీ వాటి నైజం. మరోవైపున తన జాతీయ వ్యూహాలలో భాగంగా ఈ పార్టీల పట్ల తన వైఖరి గురించి బిజెపి కూడా ఉద్దేశపూర్వకంగానే తికమక సృష్టించింది. ఇంకా కొనసాగిస్తోంది కూడా. వాటి వాటి అనుకూల మీడియాలు కూడా తమవైన ఊహాగానాలతో కల్పనా కథలతో కాలక్షేపం చేశాయి. వీటిలో దేనిపైనా వీటి నాయకులు ఇదమిత్థంగా ప్రకటన చేయకుండా అస్పష్టతకే బలం చేకూర్చడం ఇందులో భాగమే. బెంగళూరులో ఈ నెల మూడవ వారంలో జరిగే ప్రతిపక్షాల మలి విడత సమావేశం, బిజెపి ఆధ్వర్యంలో జరిగే ఎన్‌డిఎ విస్తృత సమావేశం వీటికి జాతీయ ప్రతిధ్వనిగా వున్నాయి.

తెలంగాణలో తాము అధికారంలోకి రాబోతున్నామని హడావుడి చేసిన బిజెపి బాగా ముందుగానే చేతులెత్తేయడంతో ఈ ప్రహసనం మొదలైంది. బండి సంజరు అధ్యక్షుడైనాక దూసుకుపోతున్నామనీ ఇతర పార్టీల నేతలు క్యూలు కడుతున్నారని పెద్ద హంగామా చేశారు. దుబ్బాక జిహెచ్ఎంసి, హుజూరాబాద్ ఎన్నికలలో విజయాలు ఇందుకు నిదర్శనాలుగా చెప్పబడ్డాయి. అయితే ఆ రెండు శాసనసభ ఉప ఎన్నికలలోనూ రఘునందన్, ఈటల రాజేందర్ గెలుపులు ప్రత్యేక పరిస్థితులలో లభించాయనీ, జిహెచ్ఎంసి లో సంజరు మతతత్వం రెచ్చగొట్టడంతో అధికంగా సీట్లు వచ్చాయని అందరికీ తెలుసు. అయినా కావాలనే ఈ హైప్‌ను పెంచుతూ రావడానికి కొన్ని మీడియా సంస్థలు వ్యూహాత్మకంగా కారణమైనాయి. ఆ ఊపులో కాంగ్రెస్ నుంచి వచ్చి చేరిన కోమటిరెడ్డి రాజగోపాల్ అసెంబ్లీకి రాజీనామా చేసి మునుగోడులో ఉప ఎన్నిక తీసుకొచ్చి భంగపడ్డారు. కాకపోతే ఇక్కడ వామపక్షాలు బలపర్చి వుండకపోతే టిఆర్ఎస్/బిఆర్ఎస్ గెలిచి వుండేది కాదని కూడా తేలిపోయింది. ఈ ఎన్నికకు కాస్త ముందుగా ఆపరేషన్ ఫాంహౌస్‌లో చిక్కిపోయిన బిజెపి బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవితను ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో భాగస్వామిగా ఆరోపించి దాడి చేసింది. ఈడీ ఆమెను పలుసార్లు విచారించింది. కవితనే గాక కెసిఆర్‌ను కూడా అరెస్టు చేస్తామన్న స్థాయిలో బండి సంజరు వంటి వారు రెచ్చిపోయి మాట్లాడారు. ప్రతిపక్షాలపై కేంద్ర దర్యాప్తు సంస్థలను కావాలని ఉసిగొలుపుతున్నారని బిఆర్ఎస్‌తో పాటు సుప్రీం కోర్టులో కేసు వాదించిన కాంగ్రెస్ రాష్ట్రంలో మాత్రం కెసిఆర్ ప్రభుత్వంపై చర్య తీసుకోవాలని విమర్శలు చేస్తూనే వచ్చింది. కర్ణాటక విజయం తర్వాత జోష్ పెరిగినట్టుగా దాడి తీవ్రం చేసింది. బిజెపి చేరికల కమిటీ ఎన్ని తంటాలు పడినా చెప్పుకోదగిన వారెవరూ చేరకపోవడం వాస్తవ పరిస్థితిని వెల్లడించింది. బిఆర్ఎస్ నుంచి నిష్క్రమించిన పొంగులేటి శ్రీనివాస రెడ్డి వంటివారు కూడా కాంగ్రెస్ లోనే చేరడం బిజెపికి మరీ ఇబ్బందికరంగా మారింది. కెసిఆర్ కూడా తమకు రాజకీయ ప్రత్యర్థి కాంగ్రెస్ తప్ప బిజెపి కాదని పలుసార్లు ప్రకటించారు. కాంగ్రెస్ బిజెపి రెండింటిపైనా సమానంగా విమర్శలు చేసే ఆ పార్టీని పాట్నా సదస్సుకు ఆహ్వానించలేదు కూడా. బిజెపిపై కెసిఆర్ విమర్శల తీవ్రత తగ్గిందనే అభిప్రాయమూ పెరిగింది. ఆ దశలో ఉభయ కమ్యూనిస్టు పార్టీలు సమావేశమై కెసిఆర్‌ను కలసి ఎన్నికల విషయమై స్పష్టతకు రావాలని నిర్ణయానికి వచ్చాయి. బిజెపికి వ్యతిరేకంగా బిఆర్ఎస్‌తో కలసి పని చేస్తామని ప్రకటించిన కమ్యూనిస్టులు ఇప్పుడు కాంగ్రెస్‌తో చేతులు కలుపుతారని కూడా కొన్ని మీడియాలు రాశాయి. తాము బిజెపికి వ్యతిరేకంగా వుండాలనే బిఆర్ఎస్‌కు చెబుతామనీ, సీట్ల చర్చల కోసం తాముగా అడగబోమని కూడా ఉభయ పార్టీలు ప్రకటించాయి. నిజానికి కేరళలో సిపిఎం ఇప్పటికే విమర్శించినట్టుగా జాతీయ స్థాయిలో బిజెపిని ఓడించాలనే తన లక్ష్యానికి ఆ యా రాష్ట్రాలలో ప్రాంతీయ లౌకిక పార్టీల పట్ల తీసుకోవలసిన వైఖరికి మధ్య కాంగ్రెస్ సమతుల్య వైఖరి తీసుకోలేకపోవడం తెలంగాణ లోనూ వుంది. పైగా బిజెపి, బిఆర్ఎస్ ఒకటేనన్న వైఖరి ముదిరి మొన్న ఖమ్మంలో జరిగిన బహిరంగ సభలో రాహుల్‌గాంధీ దానికి బి-టీమ్‌గా ఆరోపించారు. సహజంగానే దీనిపై పాలక పార్టీ విరుచుకుపడి మీరిద్దరే ఒక టీమ్ అన్నట్టు ఎదురుదాడి చేసింది. ఈ మూడు పార్టీలూ తక్కిన ఇద్దరినీ ఒక టీమ్‌గా విమర్శించడం పరిపాటిగా మారింది. ఇవన్నీ ఎలా వున్నా బిజెపి రాష్ట్ర నాయకత్వంపై పార్టీలో అంతర్గతంగానే తీవ్ర అసంతృప్తి, అంతఃకలహాలు పెరుగుతూనే వచ్చాయి. ఈటల రాజేందర్‌ను అధ్యక్షుడిని చేస్తారని ఒక లాబీ చాలా కాలంగా చెబుతూ వచ్చింది. దాన్ని మరో వర్గం వ్యతిరేకించడంతో మధ్యే మార్గంగా మళ్లీ కిషన్‌రెడ్డిని తీసుకొచ్చారు. అయితే ఈ లోగా విజయశాంతి, జితేందర్‌రెడ్డి, రాజగోపాలరెడ్డి, రఘునందనరావుతో సహా ప్రతి వారూ బహిరంగంగానే ధిక్కార స్వరం వినిపించారు. రఘునందన్ అయితే సంజరుకి రూ.వంద కోట్లు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. నా వల్లనే పార్టీకి ఊపొచ్చిందని ఆయనా రాజేందర్ పోటీలు పడ్డారు. దాదాపు వారం సాగిన ఈ తంతు కాంగ్రెస్ కలహాలను కూడా మరపించింది. ఈ మొత్తం వ్యవహారం పదవుల కోసమే గాని వీరిలో ఎవరూ మత రాజకీయాలపై అభ్యంతరం పెట్టింది లేదు. బండి సంజరుని కేంద్రంలోకి తీసుకుంటారని కూడా దాదాపు నమ్మకంగా చెబుతున్నారు. తెలంగాణలో మొదలైన ఈ లొల్లి ఎ.పి కి పాకి అక్కడా అధ్యక్ష మార్పును తెరపైకి తెచ్చింది. సోము వీర్రాజుకు ఎసరు పెట్టింది. ఈ క్రమంలో సత్యకుమార్‌ను చేస్తారని ఒక లాబీ ప్రచారం నడిపింది. తనను తెలుగుదేశం అనుకూలుడుగా ప్రచారం చేసింది మరో వర్గం. టిడిపి నుంచి వచ్చి చేరిన సుజనా చౌదరి వంటి వారి పేర్లు కూడా వినిపించాయి. (సైడ్ లీడ్) చివరకు ఎన్టీఆర్ కుమార్తె దగ్గుబాటి పురంధేశ్వరిని అధ్యక్ష పదవిలో నియమించారు. రాష్ట్ర విభజన నిర్ణయం వరకూ కాంగ్రెస్‌లో వుండి తర్వాత బిజెపి లోకి మారిన ఆమె వ్యక్తిగతంగా, కుటుంబపరంగా టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుకు సరిపడని వ్యక్తిగా భావిస్తారు. బిజెపితో మరోసారి పొత్తు పెట్టుకోవడం కోసం చంద్రబాబు ఆరాటపడుతూ అందుకోసం అమిత్‌షా, నడ్డాలను కూడా కలసి వచ్చిన నేపథ్యంలో ఈ నియామకం అందుకు విరుద్ధమైన సంకేతాలిచ్చింది. ఈ నిర్ణయం జరిగే సమయంలోనే ఎ.పి ముఖ్యమంత్రి జగన్ ఢిల్లీలో వుండి ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్‌షాలను కలిసి కొన్ని నిధులు విడుదల కావడం కూడా రాజకీయ జోస్యాలను రక్తికట్టించింది. గోదావరి జిల్లాల్లో వారాహి యాత్ర చేస్తున్న జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ కూడా ఈ పొత్తుల ముచ్చట గందరగోళం పెంచడానికి తన వంతు పాత్ర పోషించారు. ఏతావాతా బిజెపి ద్వంద్వ రాజకీయ క్రీడలో మూడు ప్రాంతీయ పార్టీలు పాచికలుగా ఉపయోగపడ్డాయి. ఎవరితో పొత్తు పెట్టుకోకుండానే అందరి మద్దతు తీసుకోవచ్చనే బిజెపి వ్యూహానికి భూమిక కల్పించాయి. అయితే ఇప్పటికీ ఈ విషయంలో అంతిమ నిర్ణయం మిగిలే వుంది. ఎన్‌డిఎ సమావేశానికి టిడిపి వెళుతుందని కూడా అనుకూల ఛానళ్లు హడావుడి చేసినా చివరకు ఆహ్వానం రాలేదని ఆ పార్టీయే ప్రకటించాల్సి వచ్చింది. పంజాబ్‌లో అకాలీదళ్ విషయంలోనైతే తాము మళ్లీ ఎన్‌డిఎలో చేరబోమని వారే ప్రకటించారు గాని టిడిపి మాత్రం ఆ పనిచేయడానికి సిద్ధంగాలేదు. వైఎస్ షర్మిల పార్టీ బిజెపికి దగ్గరైనట్టు ఒక దశలో కనిపించగా తర్వాత కాంగ్రెస్‌లో కలసిపోతుందని, లేదంటే చేతులు కలుపుతుందని కథనాలు కూడా ఎ.పి, తెలంగాణలలో శీర్షికలయ్యాయి. ఎ.పి లో జగన్‌పై ఆమె రాజకీయంగా పోరాడుతుందని కూడా ఆ మీడియా కథనాలిచ్చింది. తాను తెలంగాణకే పరిమితమంటూ ఖండన విడుదల చేసిన షర్మిల కాంగ్రెస్‌తో బంధం విషయం మాత్రం తేల్చలేదు. అయితే వైఎస్ జయంతికి సోనియా గాంధీ ఇడుపులపాయ వస్తారనే వార్తలు నిజం కాకపోవడంతో ఈ కథలు కూడా తేలిపోయినట్టే. సీనియర్ నాయకుడు కెవిపి రామచంద్రరావు వంటివారు కూడా బలపర్చిన ఈ కథనం ఎందుకు విఫలమైందో లేక మరేదైనా మార్పు వుందో చూడవలసిందే. అయినా ఆమె ప్రభావం చాలా పరిమితమే అన్నది ఒకటైతే పాలేరులో పోటీపైనే దృష్టి పెట్టే అవకాశం ఎక్కువగా కనిపిస్తుంది. తెలంగాణలో టిడిపి, జనసేనలతో పొత్తు ప్రసక్తి లేదని కూడా బిజెపి ప్రకటించింది. చివరగా ప్రధాని మోడీ పర్యటన తరుణంలో బిఆర్ఎస్ నాయకుడు కెటిఆర్ మరోసారి ఆయనపై విమర్శలు సంధించారు. ఈ పర్యటనలో అధికారిక కార్యక్రమాలలో కూడా ముఖ్యమంత్రి కెసిఆర్ పాల్గొనలేదు. బహిష్కరిస్తున్నట్టు ఆ పార్టీ ప్రకటించింది. తమ పార్టీ సభల్లో ప్రధాని కెసిఆర్ ప్రభుత్వం అవినీతి మయమని తీవ్రంగా దాడి చేశారు. ఇటీవల మధ్యప్రదేశ్, మహారాష్ట్ర సభలలోనూ ఆయన కెసిఆర్ కుటుంబ అవినీతి ఆరోపణలంటూ ప్రస్తావించారు. అవినీతి కోసమే ఢిల్లీ, తెలంగాణ ప్రభుత్వాలు సహకరించుకుంటున్నాయని ఆప్‌ను కూడా రంగంలోకి తెచ్చారు. ప్రతిపక్షాల జాతీయ సమావేశం జరగనున్న నేపథ్యంలోనే మోడీ ఇవన్నీ మాట్లాడారనేది స్పష్టమే. ఒక విధంగా ఇది బిఆర్ఎస్ వారితో కలిసివున్నట్టు కాంగ్రెస్ చేసే ఆరోపణకు సమాధానం కూడా. మోడీతో పాటు సభలో పాల్గొన్న నేతలు కూడా బిఆర్ఎస్‌తో కలిసే ప్రసక్తిలేదని మరీ మరీ చెప్పారు. ఈ విధంగా తెలంగాణ రాజకీయ దృశ్యం మళ్లీ యథాస్థితికి వచ్చినట్టే. కానీ కాంగ్రెస్ మాత్రం తన ఆరోపణ కొనసాగిస్తుంటే బిఆర్ఎస్ ఈ ఉభయులనూ కలిపి ఖండిస్తున్నది. శాసనసభ ఎన్నికలు సమీపించిన సమయంలో బిజెపి అంతర్గత సంక్షోభంలో చిక్కుకోవడం ముందే ఓటమిని అంగీకరించిన చందంగా వుంది. అయినా తామే గెలుస్తామని హడావుడి సాగిస్తూనే వుంది. కాంగ్రెస్ దూకుడు పెరిగినా విజయం సాధించే స్థాయిలో వుందా అనేది ప్రశ్నార్థకమే. ఇక బిఆర్ఎస్ తాజా పరిణామాల దృష్ట్యా ఏ విధమైన కార్యాచరణ స్పష్టత ఇస్తుందోనని పరిశీలకులు ఎదురు చూస్తున్నారు. ఎ.పి లో బిజెపి ప్రభావం నామమాత్రమైనా మూడు ప్రాంతీయ పార్టీలూ అనుకూలంగానే వున్నందున ఎలాంటి రాజకీయ కుయుక్తులకు పాల్పడుతుందనే విషయంలో అప్రమత్తంగా వుండాల్సిందే. ఎన్నికల్లో తాము ఒంటరిగానే పోటీ చేస్తామని ఎప్పటిలాగే వైసిపి చెబుతున్నా ఇతర కోణాలు చూడవలసిందే. ఇవన్నీ ఒకటైతే ముందస్తు లేదా జమిలి ఎన్నికలంటూ బిజెపి సృష్టించే సందేహాలు కూడా అస్పష్టత పెంచుతున్నాయి. ఈ మొత్తం కమలం కమాల్ ఇప్పట్లో తేలదేమో!



# నదిలేని ఊరి నుంచి ...

ఆ ఊరు నుంచి క్రితం ఏడు కొందరు
వెళ్లిపోయారుజి
ఈసారి అతని వంతు వచ్చింది
మునుపు వెళ్లినవాళ్లలాగే అతనూ
కదిలి వెళ్లిపోతుంటే –
ఎవరిదో తెలిసిన గొంతే ఎక్కడనుంచో
వినిపించింది!
ఆగి చుట్టూ చూశాడు ...
ఎవరూ కనిపించకపోయేసరికి
మళ్లీ నడక మొదలుపెట్టాడు
ఎవరో మళ్లీ పిలుస్తున్నారా?
పిలిచినట్టే అనిపించి ఆగి మళ్లొకసారి
చుట్టూ పరికించాడు
లేరు, పిట్ట మనిషైనా కనిపించలేదు !
ఇక వెనక్కి తిరగడానికి మనసొప్పక
ముందుకే నడిచాడు
అతను నడిచిన తోవంతా నీళ్లులేని
ఎండిన నది పరుచుకుని వుంది
ఇంతవరకూ అతనిని పిలిచినది నదో
వూరిని వదిలి వెళ్లిపోతున్నాడని తెలిసి
బోరున ఏడ్వలేక
లోలోపలే కుమిలిపోతున్న
అతనో
ఆ ఊరి నుంచి ఇంకొంతమంది
రెప్పలు మూసిన నది వొద్దున అతని
వెనుకే



నడుస్తున్నారు !

– బాల సుధాకర్

## ఎస్.ఎఫ్.ఐ ఆదోని నూతన పట్టణ కమిటీ ఎన్నిక: ఎస్ఎఫ్ఐ




ఆదోని ప్రజాపాలన ప్రతినిధి : విద్యారంగ సమస్యల పరిస్కారం కోసం ఎస్.ఎఫ్.ఐ నిరంతరం పోరాడుతుందని ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా, తెలిపారు. ఆదోని పట్టణంలో స్థానిక యుటిఎఫ్ కార్యాలయం నందు జనరల్ బాడీ సమావేశం అనంతరం ఎస్.ఎఫ్.ఐ ఆదోని పట్టణ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిస్కారం కోసం ఎస్.ఎఫ్.ఐ నిరంతరం పని చేస్తుందని, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం విద్యార్థులు పోరాటాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు ఆదోని పట్టణ నూతన కమిటీ 18 మందితో ఆదోని పట్టణ నూతన పట్టణ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. నూతన పట్టణ కమిటీ అధ్యక్షులు గా భరత్, పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు, పట్టణ ఉపాధ్యక్షులుగా గౌస్ నాగరాజు, గణేష్, పట్టణ సహాయ కార్యదర్శులుగా పవన్, శశిధర్ కమిటీ సభ్యులుగా, 12మంది ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు అనంతరం నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ, పిలుపుతో పాటు ఆదోని పట్టణంలో డిగ్రీ కళాశాల భవనం నిర్మించేంతవరకు అదే విధంగా, నూతన విద్యా విధానానికి వ్యతిరేకంగా, ఎయిడెడ్ విద్యా సంస్థలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, స్థానిక విద్యా రంగ సమస్యల పరిష్కారం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని వారు తెలిపారు

## నంద్యాల గుడ్ షెప్పర్డ్ ప్రైవేట్ స్కూల్ గుర్తింపును శాశ్వతంగా రద్దు చేసి, చర్యలు తీసుకోవాలి

**రాయలసీమ విద్యార్థి యువజన సంఘాల జేఏసీ ఉమ్మడి జిల్లాల నేతలు**



నంద్యాల ప్రజాపాలన ప్రతినిధి :స్పెషల్ ఫీజు , అడ్మిషన్ ఫీజు , టెస్టులు , బుక్కులు , అంటూ రకరకాల పేర్లతో కార్పొరేట్ స్కూల్లను మించి ఫీజులు వసూలు.వ్యాపార సముదాలను తలపించేలా పాఠశాల ప్రాంగణం.ఎవరైతే మాకేంటీ.?మా రూపే సప'రేటు' అన్న చందంగా గుడ్ షెప్పర్డ్ పాఠశాల తీరు.విద్యార్థులకు ఏదైనా సమష్య జరిగితే అంతా మేము భరిస్తామనీ హడావిడీ , తరువాత పట్టీపట్టనట్లుగా వ్యవహరిస్తున్న యాజమాన్య వైఖరి.గుడ్ షెప్పర్డ్ ఇంగ్లీషు మీడియం పాఠశాలపై చర్యలు తీసుకోకపోతే జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరాహార దీక్షలు చేపడుతాం:– రాయలసీమ విద్యార్థి , యువజన సంఘాల జేఏసీ నేతలు రాగిరి చంద్రప్ప , శ్రీరాములు , రామచంద్రుడు , రామకృష్ణ , రాజునాయుడు , వేణుమాధవ రెడ్డిలు హెచ్చరిక.పేద విద్యార్థుల నుండి చదువుల పేరుతో , అడ్మిషన్ ఫీజులు , స్పెషల్ ఫీజుల రకరకాల పేర్లతో విద్యార్థుల తల్లిదండ్రుల నుండి లక్షలాది రూపాయలు వసూలు చేస్తూ , మాకు ప్రభుత్వ నిబంధనలు వర్తించవు అంటూ ఫీజుల దోపిడీ చేస్తున్న నంద్యాల గుడ్ షెప్పర్డ

## నష్టపోయిన ప్రతి ఒక్క రైతుకు ఎకరానికి 30 వేల రూపాయలు ఇన్సూరెన్స్ పరిహారం చెల్లించాలి..: ఏపీ రైతు సంఘం



కర్నూలు ప్రజాపాలన ప్రతినిధి : ఈ దినం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి గారు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కర్నూలు జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు పత్రిక సమావేశంలో మాట్లాడారు. గత ఏడాది ఇన్సూరెన్స్ పరిహారాన్ని ఈ దినము రాష్ట్ర ముఖ్యమంత్రి గారు అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో విడుదల చేశారు. అయితే 50 లక్షలు మంది రైతులు రాష్ట్రవ్యాప్తంగా పంటల నష్టపోతే కేవలం 10 లక్షల మంది రైతులకు ఒకవెయ్యి170 కోట్లు రూపాయలు మాత్రమే విడుదల చేయడం జరిగింది. గత సంవత్సరం 13 లక్షల మందికి రెండువేల 900 కోట్లు రూపాయలు బీమా పరిహారం కింద రైతులకి అందించారు. అంటేదాదాపు ఒక వేయి ఎనిమిది వందల కోట్ల రూపాయలు తక్కువగా రైతులకు అందించి భీమా సంస్థలుకు ఆ మొత్తాన్ని మళ్లించారు. అలాగే రెండు వేలు ఇరవై సంవత్సరం లో పది హేడు వందల కోట్ల రూపాయలు వైఎస్సార్ బీమా పరిహారం కింద రైతులకి అందించారు. ఈ ఏడాది మాత్రం %జూఎ% ఫసల్ బీమా పథకం తో అనుసంధానము చేయడం వల్ల లక్షలాది మంది రైతులు రాష్ట్రవ్యాప్తంగా బీమా పరిహారం అందకుండా పెద్ద ఎత్తున నష్టపోయారు. కావున వెంటనే పంట నష్ట పోయిన రైతులకు బీమా పరిహారం కింద ఎకరాకు 20వేల నుండి 30వేల రూపాయల వరకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని కోరారు. బీమా పథకం అమలు లోపాభీష్టంగా ఉన్నదని అన్నారు. కావున వెంటనే పునః పరశీలన చేయాలని డిమాండ్ చేశారు.

## ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంటూరు జిల్లా అధ్యక్షులుగా పంచుమర్తి లక్ష్మి భీమేష్



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూలై 9 (ప్రజాపాలన ప్రతినిధి): జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు గుంటూరు జిల్లా అధ్యక్షులుగాపంచుమర్తి లక్ష్మీ భీమేష్ ను ఎన్నిక చేసి నియామక పత్రం ఆర్ కృష్ణయ్య ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎన్ మారేష్రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వేముల బేబీ రాణి చేతుల మీదగా నియామక పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ పంచుమర్తి లక్ష్మీ భీమేష్ బీసీ సంఘం బలోపేతానికి కృషి చేయాలని చట్టసభలలో 50% రిజర్వేషన్ కోసం పోరాటానికి బీసీలను సంసిద్ధం చేయాలని తెలియజేశారు. బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎన్ మారేష్ మాట్లాడుతూ బీసీల సమస్యల పట్ల నిరంతరం పోరాటం చేయాలని ఆర్ కృష్ణయ్య స్ఫూర్తితో బీసీ భావజాలన్నీ తెలియజేశారు గుంటూరు జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు కమిటీలు వేసి బీసీ సంఘాన్ని బలోపేతం చేయాలని తెలియజేశారు. ఈ సందర్భంగా పంచుమర్తి లక్ష్మీ భీమేష్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు గుంటూరు జిల్లా అధ్యక్షులు బాధితులను నన్ను ఎన్నిక చేసినందుకు జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య కి రాష్ట్ర అధ్యక్షులు మారేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఆర్ కృష్ణయ్య ఆశీస్సులతో రాబోయే రోజుల్లో గుంటూరు జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు కమిటీలు వేసి గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు బీసీ సంఘాన్ని బలోపేతం చేస్తానని తెలియజేస్తున్నాను రాబోయే రోజుల్లో గుంటూరు జిల్లా వేదికగా పదివేల మందితో బీసీ గర్జన నిర్వహిస్తామని తెలియజేస్తున్నాను. ఈ సందర్భంగా పంచుమర్తి లక్ష్మీ భీమేష్ కు వేముల బేబీ రాణి శుభాకాంక్షలు తెలియజేశారు పల్నాడు జిల్లా అధ్యక్షులు ఓర్చు బాలా శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఓ ఆంధ్రుడా నీలి రాజ్య స్థాపనకు కదలి రండీ



పల్నాడు జిల్లా బ్యూరో .సత్తనపల్లి .జూలై 9 (ప్రజాపాలన ప్రతినిధి): ఆర్థిక, సామాజిక, రాజకీయంగా దోపిడీకి గురవుతున్న ఓ ఆంధ్రుడా నీలి రాజ్యా స్థాపనకు కదలి రావాలి లిజై భీమ్ భారత్ పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్లి పిలుపునిచ్చారు. ఆదివారం పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో జై భీమ్ భారత్ పార్టీలి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్టంలో సహజ సంపదను కొల్లగొట్టం నుంచి అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేస్తూ దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. మాది, కుల, మత, ఆధిపత్య పార్టీ కాదని సమ సమాజ స్థాపన కోరుకునే మానవతా పార్టీ అన్నారు. అంబేద్కర్ కలలు కన్న సుపరిపాలన అందించేందుకు ఉవ్వెత్తిన ఎగసిపడే ఉద్యమ కెరటంలా కదలి రావాలి సూచించారు. పార్టీ తరుపున సత్తెనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి గా పోటీ చేస్తున్న తన గోడ పత్రికలను శనివారం కేంద్ర కార్యాలయంలో పార్టీ అధినేత లిజడ శ్రావణ్ కుమార్లి ఆవిష్కరించారని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మాతంగి సుధాకర్ రావు, నాయకులు జడ కమల్ కుమార్, మహంకాళి వెంకట్రావ్, ధార సుధాకర్, జమళ్ళమూడి శ్రీనివాస్, కురవడి వెంకట్, పద్మారావు, రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షుడు మెడికొండ జయకుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వీరబాబు, చవల కృష్ణా ఆంజనేయులు, రాజకీయ వ్యవహారాల కమిటీ రాష్ట్ర చైర్మన్ ఏనుగుపల్లి కృష్ణా, జగ్గారపు మల్లిఖార్జున రావు, జర్రిపోతు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## సత్యసాయి జిల్లా ధర్మవరం చేనేత వస్త్రా వ్యాపారలను చిత్రహింసలకు గురి చేయడం దుర్మార్గమైన చర్య: పంచుమర్తి లక్ష్మిభీమేష్



పల్నాడు బ్యూరో. నరసరావుపేట. జూలై 9 (ప్రజా పాలన ప్రతినిధి): విజయవాడ ఆలయ సిల్క్ హౌస్ అవినాష్ సరుకు ఇచ్చిన ధర్మవరం వారి పట్ల వ్యవహరించిన తీరు చాలా దుర్మార్గమైన చర్య తక్షణమే ఈ చర్యకి కారణం ఐన ఆలయ సిల్క్స్ యాజమాన్యం అవినాష్ ని అరెస్ట్ చేసి తక్షణమే అదుపులోకి తీసుకోవాలి, లేని యడల ఈ రాష్ట్ర ప్రభుత్వం పై ముఖ్యముగా విజయవాడ లో వ్యాపారం చేస్తూ సొమ్ము లు ఇవ్వకుండా ఇటువంటి బెదిరింపులచర్యలు అనేవి చెడు ప్రభావం పడుతుంది అనుటలో సందేహం లేదు. విజయవాడ లో ధర్మవరం చేనేత కార్మికులపై చేసినదాడి మరియు చేనేత వ్యాపారస్తులను ఆనంద్, శశి, అవమానించిన అంశాన్ని యావత్ చేనేతకులం పై దాడిగా నేను భావిస్తున్నాను అని బి. సి. నాయకులు పంచుమర్తి పేర్కొన్నారు. ఒక వైపు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గారు బి. సి. లకు అండగా ఉన్నాను అని చెపుతుంటే కొంతమంది వ్యక్తులవల్లనే ప్రభుత్వం కి చెడ్డ పేరు తెస్తున్నారు అని అన్నారు. దీని నివారణకు ఆలయ సిల్క్ హౌస్ ఓనర్ పై వెంటనే కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా బుద్ధి చెప్పాలి బాధితులకు రావాల్సిన బకాయిలు వెంటనే వచ్చే విధంగా చూడాలన్నారు.ప్రభుత్వం మంచి ధోరణి తో చేనేత వ్యాపారులకు అండగా ఉండాలి అని రాబోయే రోజుల్లో రాయలసీమ లో కోస్తా ఆంధ్రప్రదేశ్, ఉత్తరాంధ్ర లో ఉన్న చేనేతలు ఐక్య (జె. ఎ. సి )కార్యక్రమం తో ఇటువంటి సంఘటనపై ప్రజల్లో చైతన్యం చేస్తాము అని తెలిపారు.

## ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ జులై 9 ప్రజా పాలన ప్రతినిధి:మండలం లోని లింగాలపాడు గ్రామంలో శ్రీ సత్య సాయి సేవ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని శాసనసభ్యులు మొండితోక జగన్ మోహ న్ రావు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ సంస్థలు ఏర్పాటు చే స్తున్న వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసు కోవాలని సూచించారు స్వచ్ఛంద సంస్థలు ముందుకొ చ్చి గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వ హించి నిరుపేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిం చడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రా మ సర్పంచ్ బొల్లినేని పద్మజ, ఎంపీటీసీ గరిమిడి నర సింహారావు, శ్రీ లక్ష్మీ పేరంటాలమ్మ తల్లి ఆలయ చైర్మ న్ పారుపల్లి హరిబాబు, బొల్లినేని శ్రీనివాసరావు, స త్యసాయి సేవా సంస్థ ప్రతినిధులు కొమరగిరి శ్యామ్ ప్రసాద్, ఉప్పుటూరి వాసుదేవరావు, టి రాఘవరావు తదితరులు పాల్గొన్నారు

## వ్యక్తిగత విమర్శలు చేయడం సిగ్గుచేటు: మాజీ ఎమ్మెల్యే తంగిరాల



నందిగామ జూలై 9 ప్రజాపాలన ప్రతినిధి: ప ట్టణంలోని మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఒక ప్ర కటనలో మాట్లాడుతూ వైసీపీ నాయకులు ఆమెపై వ్యక్తిగత విమర్శలకు పాల్పడుతున్నారని ఇలాంటి వ్యక్తిగత విమర్శలు మంచిది కాదని హితవు పలి కా రు దివంగత నేత పుట్టినరోజు నాడు మాట్లాడాల్సిన విషయాలు కూడ మరిచి, వివేకం కోల్పోయి ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ ప్రతిపక్ష నాయకురాలిపై వ్యక్తిగత విమర్శలు చేయడం సిగ్గుచేటు పని అన్నారు జ యంతి కార్యక్రమంలో ఏ విషయాలు మాట్లాడాలన్న కనీస విజ్ఞత కూడా లేకుండా ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ సంస్కార రహితంగా చేసిన వ్యాఖ్య లను ఆమె తీవ్రంగా ఖండించారు. వ్యక్తిగత విమర్శలు రాజకీయాల్లో ఆరోగ్యకరమైన సాంప్రదాయం కాదని భావించి మేము ఆ విషయాల జోలికి వెళ్లడం లేద న్నారునందిగామ రూపురేఖలు మారింది మీ అవినీతి దాహంలో, దురాక్రమణాల్లో, పెరిగిన మీ బినామీ ఆ స్తుల్లో మాత్రమే కానీ అభివృద్ధిలో కాదన్నది ప్రజలకు స్పష్టంమైన విషయంమీకు ప్రజలు తగిన బుద్ధి చెప్పే రోజు చేరువలోనే ఉంది మిగిలి ఉన్న ఈ కొద్ది రోజు లైనా ఇలాంటి నిరుపయోగమైన విమర్శలు కట్టిపెట్టి పనికొచ్చే పనిలేవైనా చెయ్యండని హితవు పలికారు

## రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా 12వ వార్డు ఇన్చార్జి గాబ్రియల్ ఆధ్వర్యంలో గ్రైండర్సు. తోపుడు బండ్లు పంపిణీ



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూలై 9 (ప్రజాపాలన ప్రతినిధి.): వైయస్ రాజశేఖం రెడ్డి 74వ జయంతి సందర్భంగా 12వ వార్డు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి గంటేనపాటి గాబ్రియల్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సహకారంతో 12 అవార్డు ప్రజలకు గ్రైండర్స్ తోపుడు బండ్లు పంపిణీ చేశారు. 12 అవార్డులో షాలిమ్మ నగర్ లో కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి అడుగుజాడల్లో ముఖ్యమంత్రి జగన్ పరిపాల చేస్తున్నాడని అన్నారు సంక్షేమ పథకాలతో ఆంధ్రప్రదేశ్ ప్రపంచంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉందని అన్నారు ప్రతి ఇంటికి గడప వద్దకు పాలన అందిస్తున్నామని సంక్షేమ పథకాలు ఇంటింటికి అందిస్తున్నామని తెలిపారు ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉన్నారని అన్నారు 12వ వార్డులో కోట్ల రూపాయల నిధులతో సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రమణారెడ్డి సుజాత పాల్ నేలటూరి మురళి, తలారి నాని, హాలీవుడ్ చెప్పు షాప్ రెడ్డి పుష్ప రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థులకు న్యాయం చేయాలి: ఏ ఐ ఎస్ ఎఫ్ నాయకులు



పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణ ఏ ఐ ఎస్ ఎఫ్ నిర్మాణ మహాసభను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఆదివారం పల్నాడు జిల్లా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు రాంబాబు విచ్చేసి ఎఐఎస్ఎఫ్ పతాకావిష్కరణ చేశారు.. రానున్న రోజులలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఇంచార్జ్ బిలాల్, మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా సాంఘిక సంక్షేమ హాస్టల్లో వసతులు కల్పించాలని కలెక్టరేట్లో వద్ద రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టిన ఈ రాష్ట్ర ప్రభుత్వానికి చీమకుట్టినట్టుగా కూడా లేదని వాపోయారు, కాబట్టి ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని పేద విద్యార్థులకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోకపోతే ఏ ఐ ఎస్ ఎఫ్ రాష్ట్రవ్యాప్తంగా బంద్ కు పిలుపునిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్ష, కార్యదర్శులుగా వీరేంద్ర నాయక్, వాగ్గే నాయక్ ను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గురజాల నియోజకవర్గ ప్రెసిడెంట్ మీర్జా, మధు, సాయి, ఉమరా,రాజా, తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన లక్ష్మి గానాఅమృతం



గుడివాడ : ఎంతో మందిలో దాగి ఉన్న గానాన్ని వెలికి తీసేందుకు ఏర్పాటు చేసిన లక్ష్మీ గానామృతం అద్భుతాంగా ఉందని కళాకారుల సమైఖ్య అధ్యక్షుడు విన్నకోట బుజ్జి అన్నారు. ఆదివారం స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం ప్రాంగణంలో లక్ష్మీగానామృతం ఆధ్వర్యంలో సినీ పాటల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ కర్ణాటకలోని గాయకులు పాల్గొన్ని వారి ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమ ఆర్గనైజర్ వెంకటలక్ష్మి సతీష్‌లు గాయని గాయకులను సత్కరించారు, అనంతరం కళాకారుల సమైక్య ఆధ్వర్యంలో గాయని గాయకులకు బహుమతులు అందజేసి, సమైఖ్య సభ్యులు నెలవారి వృద్ధాప్య పింఛన్లు అందజేశారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ గాయని విజయవాడకు చెందిన ఉషారాణి పాడిన పాటలు అలరించాయి. ఈ కార్యక్రమంలో సమైఖ్య సభ్యులు లోయ రాధాకృష్ణ, సుఖమంచి మల్లిక్, తదితరులు పాల్గొన్నారు.

## భారత రాష్ట్ర సమితి సన్నాహక సమావేశం







ఇబ్రహింపట్నం జూలై తేది 9 ప్రజాపాలన ప్రతినిధి:రంగారెడ్డి జిల్లా మంచాల మండలం పరిధిలోని అస్మత్ పూర్ గ్రామ శాఖ అధ్యక్షులు పి. సత్యం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భారత రాష్ట్ర సమితి సన్నాహక సమావేశము. ఈ సమావేశానికి పరిశీలకులు గా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బిఆర్ఎస్వి ఉపాధ్యక్షులు నర్యగళ్ళ ప్రవీణ్ మాట్లాడుతూ అందరు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆదేశాలను పాటిస్తూ ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలనీ, ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించి మరోసారి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో గులాబీ జండా ఎగరేయాలనికోరారు . ఈ కార్యక్రమము లో గ్రామ సర్పంచ్ నౌసు హరిప్రసాద్ ,పార్టీ ఉపాధ్యక్షులు మహేష్,గణేష్, సీనియర్ నాయకులు శంకరయ్య ,రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రముఖ వైద్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, డా.కోట రాంబాబు



మధిర రూరల్ జూలై 9 ప్రజాపాలన ప్రతినిధి నియోజవర్గ పరిధిలో : మొదటిగా బోనకల్ మండలం రావినూతల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమరబోయిన రాంబాబు కుమార్తె నూతన వస్త్రాలంకరణ వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు మండలం మాటూరు గ్రామంలో వేల్పుల ప్రభుదాసు మనుమరాలు అన్నప్రాసన వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు ఈ కార్యక్రమాల్లో ఉమ్మినేని కృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షుడు వత్తికొండ రామకృష్ణ బంధం సైదులు గారు, బంధం తిరుపతిరావు , ఉప సర్పంచ్ కాశీ కోటేశ్వరరావు ,గణపవరపు వెంకటేశ్వర్లు గారు, చేబ్రోలు వెంకటేశ్వర్లు గారు, కపిలవాయి సత్యనారాయణ రాజు కొరివి సురేష్ పుల్లయ్య , జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు

## డంపింగ్ యార్డ్ ను దూర ప్రదేశానికి తరలించాలి



శంకరపట్నం జూలై 09 ప్రజాపాలన రిపోర్టర్:శంకరపట్నం మండల కేంద్రంలోని వాగు బ్రిడ్జి పక్కన అనేక వ్యర్థాలను రోడ్డు పక్కనే వేయడం వల్ల దుర్గంధం వెదజల్లుతు అటుగా వెళ్లే ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. జనావాసాలకు కూత వేటు దూరంలో ఈ ప్రదేశం ఉండగా దానివల్ల రానున్న వర్షాకాలంలో ప్రజలు అనారోగ్యానికి, వ్యాధులకు గురయ్యే అవకాశాలు ఉన్నందున అక్కడనుండి డంపింగ్ యార్డ్ ను దూర ప్రదేశానికి తరలించాలని గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని ప్రజలు కోరుతున్నారు.

## మొలంగూర్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



శంకరపట్నం జూలై 09 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999-2000సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు అదే పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం నిర్వహించుకున్నారు. విద్యాబోధనలు చేసిన గురువులను శాలువా పూలమాలతో సన్మానించి నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకొని ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకుని ఆప్యాయతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆనాటి గురువులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామాల్లోని బెల్టు దుకాణాల దందా జోరుగా

**చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్న ఎక్సైజ్ శాఖ అధికారులు**






రాజుపాలెం- ప్రజాపాలన :కిక్కు చుక్కలనంటుంది శ్రమజీవులు తాగే చీప్ లిక్కర్ యువత ఇష్టపడే చల్లటి బీరు ఘాటైన విస్కీ నీటైన స్కాచ్ దాకా అన్ని రకాల మద్యం బ్రాండ్లు ఇప్పుడు గ్రామాల్లోని బెల్టు దుకాణాల్లో లభ్యమౌతున్నాయి తాగేందుకు బుక్కడు నీరు లేని గ్రామాలు ఉన్నాయి కానీ మందు దొరకని గ్రామా మాత్రం ఒక్కటి లేదు. మండలంలో బెల్ట్ షాపుల దందా జోరుగా సాగుతోంది మారుమూల గ్రామాలలు కూడా మత్తులో జోగుతున్నాయి. గ్రామాల్లో పుట్టగొడుగుల్లా బెల్ట్ దుకాణాలు వెలుస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా బెల్టు షాపులు ఏర్పాటు చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. అప్పులు చేసి తాగడంతో కుటుంబాలు వీధిపాలవుతున్నాయి. రాజుపాలెం మండలంలోని గణపవరం, అనుపాలెం గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలకు రెండు మీటర్ల దూరంలోనే ఉదయం నుంచి మొదలుకొని రాత్రి వరకు చిరు వ్యాపారులు బెల్ట్ షాప్ నిర్వహిస్తున్నారు, బెల్టు షాపుల్లో రోజుకు పదివేలు పైనే ఆదాయం ఉండటంతో కిరాణ వ్యాపారి కూడా మద్యం వ్యాపారం పై ముగ్గు చూపుతున్నారు.

**కిరాణం కానీ అమ్మేది మధ్యమే!**

రాజుపాలెం మండల పరిధిలో అనేకమంది పేరుకే కిరాణా దుకాణాలు నిర్వహిస్తూ లోపల మాత్రం మద్యం వ్యాపారం చేస్తున్నారు. సొంత ఇళ్లలో పెద్ద ఫ్రిజ్ లు పెట్టుకొని మరీ విక్రయిస్తున్నారు. ప్రతి గ్రామంలో బెల్ట్ షాపుల ద్వారా మద్యం ఏరులై పారుతుందనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లోమద్యం అమ్మకాలు సిండికేట్‌గా మారడంతో బెల్టుషాపులు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి. హొటళ్లు, కిరాణషాపులు బెల్టు షాపులుగా తయారవుతున్నాయి. ప్రభుత్వదుకాణాల సూపర్వైజర్లతో కుమ్మక్కై లాభార్జనే ధ్యేయంగా గ్రామీణ ప్రాంతాల వారికి విక్రయిస్తున్నారు. మద్యం షాపులను రహదారుల పక్కన నిర్వహించరాదని అధికారికంగా వెల్లడించినప్పటికి గణపవరం , అనుపాలెం గ్రామంలో రోడ్ల పక్కనే దర్జాగా మద్యం విక్రయిస్తున్నా సంబంధిత ఎక్సైజ్ అధికారులు మామూళ్ల మత్తులో ఉండి పట్టించుకోవడం లేదనే పల్లు ఆరోపణలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత ఉన్నత అధికారులు స్పందించి నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా ఏబీవీపీ 75వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



ఇబ్రహీంపట్నం జూలై తేది 9 ప్రజాపాలన ప్రతినిధి అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ వీరపట్నం శాఖ ఆధ్వర్యంలో స్థానిక చౌరస్తాలో ఘనంగా ఏబీవీపీ 75వ ఆవిర్భావ దినోత్సవం జాతీయ విద్యార్థి దినోత్సవం సందర్భంగా ఏబీవీపీ నాయకులు వంగ.సంజీవ రెడ్డి ఏబీవీపీ జండా ఆవిష్కరణ చేసి వేడుకలను నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమం సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ జాయింట్ సెక్రటరీ వంగ.సంజీవ రెడ్డి మాట్లాడుతూ.ఏబీవీపీ 1949 జులై 9న ఢిల్లీ యూనివర్సిటీలో పురుడుపోసుకొని,దేశంలోనే అతిపెద్ద స్టూడెంట్ ఆర్గనైజేషన్ గా ఏబీవీపీ విరాజిల్లుతుంది,ఏబీవీపీ ఒక యూనివర్సిటీలో పురుడు పోసుకొని దేశంలో 7000 స్థలాలు,864 యూనివర్సిటీలో ఏబీవీపీ పని చేస్తూ ఉంది,ఏబీవీపీ జ్ఞానం శీలం ఏకత,అనే మూడు పదాలను వేదాలుగా మలుచుకొని జాతీయ పునర్నిర్మాణం కోసం జాతీయ పునర్నిర్మాణం లక్ష్యంగా చేసుకొని ఈ దేశంలోపల విద్యార్థి పరిషత్ పనిచేస్తా ఉంది స్వామి వివేకానందనీ స్ఫూర్తిగా తీసుకొని స్వామి వివేకానంద మాట ఏబీవీపీ బాటగా మలుచుకొని ఈ దేశంలో విద్యార్థి పరిషత్ పనిచేస్తా ఉంది. ఏబీవీపీ ఈ దేశంలో విద్యారంగ సమస్యలపై అనుక్షణం పోరాటం చేస్తూ విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో ఏబీవీపి పాత్ర చాలా పెద్దది,ఏబీవీపీ విద్యారంగ సమస్యలతో పాటు ఈ దేశంలో ఏ విపత్కర పరిస్థితి వచ్చినా ముందుండి ఆ సమస్యను పరిష్కరించడంలో ఏబీవీపీ ముందుండి పనిచేస్తుంది ఈ దేశంలో అనేక రకాల సమస్యలను పరిష్కరించడంలో ఏబీవీపీ పాత్ర చాలా పెద్దది,ఏబీవీపీ కాశ్మీర్ అంశాన్ని కావచ్చు భారతదేశ భూభాగంలో భాగస్వామ్యం చేయడానికి ఏబీవీపీ కీలక పాత్ర పోషించింది,ఏబీవీపీ జెండా కోసం జాతీయ జెండా కోసం ఈ దేశంలోపల ఎంతోమంది విద్యార్థి పరిషత్ కార్యకర్తలు అమరులైనారు,నేషన్ ఫస్ట్ సెల్ఫ్ నెక్స్ట్ అనే కాన్సెప్ట్ తో పనిచేస్తు,విద్యార్థి శక్తి జాతీయ శక్తి అని ఈ దేశంలో విద్యార్థి పరిషత్ విద్యారంగ సమస్యలతో పాటు సామాజిక సమస్యలు పై అనుక్షణం స్పందిస్తూ,దేశ భవిష్యత్తు కోసం అనుక్షణం పోరాటం చేస్తుంది కాబట్టే ఈరోజు విద్యార్థి పరిషత్ దేశంలో అతిపెద్ద స్టూడెంట్ ఆర్గనైజేషన్గా ఏబీవీపీ పని చేస్తుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర లా ఫోరమ్ కో కన్వీనర్ సాయి ధన్ రాజ్,జిల్లా హాస్టల్స్ కన్వీనర్ జగదీశ్,%ంటన% కన్వీనర్ సందీప్,నాయకులు పవన్,విక్రమ్,సాయి కిరణ్,వరుణ్, అమృత్,పూర్వ నాయకులు శశిధర్ రెడ్డి,సాయి చందు,వంశీ తదితరులు పాల్గొన్నారు.

## చిలుకానగర్లో పురాతన స్మశాన వాటిక ప్రహరీ గోడను కూల్చివేయడం శోచనీయం



మేడిపల్లి, జూలై 9 (ప్రజాపాలన ప్రతినిధి):చిల్కానగర్ ప్రధాన రహదారిని అనుకొని అంబేద్కర్ విగ్రహం పక్కన ఉన్న పురాతన స్మశాన వాటిక ప్రహరీ గోడను పగులగొట్టి కొన్ని సమాధులను జిహెచ్ఎంసి అధికారులు తొలగించడం శోచనీయమని బిజెపి నాయకులు దేవసాని బాలచందర్ అన్నారు. ఈ సమాధులకు సంబంధించిన ప్రజలు తీవ్రమైన మనోవేదనకు గురి అవుతున్నారని తెలిపారు. వారి మనోభావాలను దెబ్బతినేలా జిహెచ్ఎంసి అధికారులు వ్యవహరించడం సరైనది కాదని ఆయన అన్నారు. కావున ఇట్టి కూల్చివేతలను వెంటనే నిలుపుదల చేయాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుందని చెప్పారు. లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని జిహెచ్ఎంసి అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సత్యసాయి 98వ జయంతి సందర్భంగా శ్రమదానం చేసి మొక్కలు నాటిన ప్రతినిధులు



మేడిపల్లి, జూలై 9 (ప్రజాపాలన ప్రతినిధి): సత్యసాయి 98వ జయంతి సందర్భంగా రామంతాపూర్ శ్రీరామపురం కాలనీలో ఆదివారం శ్రీ లలితా పరమేశ్వరి దేవాలయంలో శ్రమదానం, మొక్కలు నాటే కార్యక్రమం త్రిమూర్తులు. రామకృష్ణ ల ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గడ్డం రవికుమార్ పాల్గొని మొక్కలు నాటి శ్రమదానం చేశారు. ఈ కార్యక్రమంలో మిన్నారావు. మీటేనాయుడు. సోమశేఖర్, శర్మ.రాములు, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి పాదయాత్ర





మేడిపల్లి, జూలై 9 (ప్రజాపాలన ప్రతినిధి) :ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి .. స్థానిక కార్పొరేటర్ బన్నల గీతా ప్రవీణ్ ముదిరాజ్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి చిలుకా నగర్ డివిజన్లో పాదయాత్ర నిర్వహించారు. పాదయాత్ర కార్యక్రమంలో భాగంగా 5వ రోజు చిలుకా నగర్ డివిజన్ చిలుకానగర్ చౌరస్తా నుండి పెద్ద మసీదు లైన్, మార్కండేయ నగర్, చిల్కానగర్ గుట్ట, అభయాంజనేయ స్వామి దేవాలయం, మల్లికార్జున నగర్ శివాలయం, న్యూరామ్ నగర్, మర్రిచెట్టు, చిలకనగర్, బొడ్రాయి ప్రాంతంలో ప్రజల నుండి సమస్యలు తెలుసుకుంటూ ఇంటి ఇంటికి తిరుగుతూ సమస్యలు మరియు వారి యోగ క్షేమాలు తెలుసుకుంటూ ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి ముందుకు సాగారు. పాదయాత్రలో ముఖ్యంగా త్రాగునీరు సమస్య, కలుషిత నీరు, ఎత్తయిన ప్రదేశాలలో త్రాగునీటి లోప్రెజర్ సమస్య, వంగిపోయిన విద్యుత్ స్తంభాల ఆధునీకరణ, వీధి దీపాల ఏర్పాటు, చిలుక నగర్ గుట్ట బాలేందర్ దుకాణం సమీపంలో ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని, ఇనుప స్తంభాలను తొలగించి, సిమెంట్ స్తంభాలను ఏర్పాటు చేయాలని, మురికి కాలువ నుండి తీసిన వ్యర్థాలను తొలగించాలని, ఓపెన్ నాలాపై పై కప్పు నిర్మాణం, మాన్యువల్స్ ఏర్పాటు చేయాలని డ్రైనేజీ , ఓపెన్ నాలా ఆధునికరణ, అవసరమైన చోట్ల మ్యాన్ హోల్ ల ఏర్పాటు, సీసీ రోడ్లు వేయాలని, విద్యుత్ స్తంభాల ఆధునీకరణ, వీధి దీపాల ఏర్పాటు, త్రాగునీరు పైపులైను వేయాలని, లీకేజీ సమస్యను పరిష్కరించాలని, న్యూరామ్ నగర్ మర్రిచెట్టు సమీపంలో కలుషిత నీరు , త్రాగునీరు ఉదయం వేళలో ఇవ్వాలని, బోర్ వెల్ హ్యాండ్ పంపు రిపేర్ చేయించాలని, విజ్ఞాన్ స్కూల్ సమీపంలో వాటర్ పైప్ లైన్ నిర్మాణం, త్రీఫేస్ ఎలక్ట్రిసిటీ, సీసీ రోడ్డు వెయ్యాలని, పెద్దబావిని శుభ్రపరచాలని, డ్రైనేజ్ వ్యవస్థను ఆధునిక పరచాలని , ఆసరా పెన్షన్స్ , భారత్ వెల్ఫేర్ అసోసియేషన్కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేయాలని, చిలకా నగర్ శివాలయం నుండి మర్రిచెట్టు వరకు స్పీడ్ బ్రేకర్ నిర్మించాలని, డ్రైనేజీ ఓపెన్ నాలా ఉండడం వల్ల దుర్వాసన సమస్య ను తొలగించి అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వేయించాలని, బ్రహ్మంగారి హిల్స్ రోడ్డు మధ్య భాగంలో ఉన్న విద్యుత్ స్తంభాలను పక్కకు మార్చాలని డ్రైనేజ్ వ్యవస్థను ఆధునికరించాలని, చిలకనగర్ గుట్ట పెద్దమ్మ గుడి పక్కన ఆలయ ప్రాంతంలో ఉన్న స్థలాన్ని పరిరక్షించాలని, మార్కండేయ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్కు కమిటీ హాల్ నిర్మించాలని , చిలుక నగర్ కుమ్మర సంఘానికి కమ్యూనిటీ హాల్ నిర్మించాలని, స్థానిక కాలనీవాసులు ఎమ్మెల్యేకు వినతి పత్రాలు అందజేశారు. అందుకు ఎమ్మెల్యే ప్రజల నుండి వినతి పత్రాలను స్వీకరిస్తూ వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేసి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ పాదయాత్రలో కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్లు సింగిరెడ్డి ధనపాల్ రెడ్డి, గుండారపు శ్రీనివాస్ రెడ్డి, టీం బి ఎస్ ఆర్ వ్యవస్థాపక అధ్యక్షుడు బేతి సుమంత్ రెడ్డి, వారి టీం సభ్యులు , చిలుకా నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పల్లే నర్సింగరావు, ప్రధాన కార్యదర్శి కొక్కొండ జగన్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, గరిక సుధాకర్, బన్నల ప్రవీణ్ ముదిరాజ్, లేతాకుల రఘుపతి రెడ్డి, గుడి మధుసూదన్ రెడ్డి, నేర్ధం భాస్కర్, జల్లి మోహన్, పిట్టల నరేష్ ముదిరాజ్, వి.బి. నర్సింహ, ఈరెల్లి రవీందర్ రెడ్డి, కొంపల్లి రవీందర్, రాజు కుమార్, ఎదుల్ల కొండల్ రెడ్డి, ఐకాన్ మోహన్ రెడ్డి, పార్నంది నర్సింగరావు, వేముల పరమేష్, డివిజన్ అధ్యక్షులు, సుడుగు మహేందర్ రెడ్డి , కాసం మైపాల్ రెడ్డి, డప్పు గిరిబాబు, పల్ల కిరణ్ కుమార్ రెడ్డి, మేకల ముత్యంరెడ్డి, పల్లే నర్సింగరావు, డాక్టర్ బి. వి. చారీ, ఎండి ముస్తాక్ , వేముల సంతోష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు గిల్బర్ట్, కుమారస్వామి, జెసిబి రాజు, స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

## శంకరపట్నం పెరిక సంఘం నూతన కమిటీ నియామకం



శంకరపట్నం జూలై 09 ప్రజాపాలన రిపోర్టర్: తెలంగాణ రాష్ట్ర పెరిక సంఘం శంకరపట్నం మండల శాఖ కార్యవర్గాన్ని ఆదివారం శంకరపట్నం మండల కేంద్రంలో నూతన అధ్యక్ష కార్యవర్గాన్ని ప్రకటించారు. పెరిక సంఘం మండల అధ్యక్షుడిగా కరీం పేట గ్రామానికి చెందిన చింతం నవీన్ కుమార్ ప్రధాన కార్యదర్శిగా కొత్తగట్టు గ్రామానికి చెందిన మీసా తిరుమలేష్ లను ఎన్నుకున్నారు. 20 మందిని వివిధ స్థాయిల సభ్యులుగా ఎన్నుకున్నట్లు అధ్యక్షుడు గాండ్ల చంద్ర శేఖర్ ప్రకటించారు.

# పల్లె పల్లెకు నాణ్యమైన ఆరోగ్య సేవలు

## ఊరు ఊరుకు ఆరోగ్య రథం సేవలు

## ప్రతి ఒక్కరికి ఆరోగ్యం సేవలు అందించడమే ఆరోగ్యపదం లక్ష్యం

## గ్రామీణ ప్రజలు సదినోపరచుకోవాలి

## ఆరోగ్య రథాన్నిప్రారంభించన చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు

## గడ్డం రంజిత్ రెడ్డి,ఎమ్మెల్యే యాదయ్య




చేవెళ్ల జూలై 9 (ప్రజాపాలన):నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో జీవించాలన్న సంకల్పంతో ' ఆరోగ్య రథం' ప్రోగ్రాం ప్రారంభించమన్నారు. కెసిఆర్ పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు ఎంత ముఖ్యమో! వాటన్నింటి కంటే ముఖ్యం పేద ప్రజల ఆరోగ్యం అన్నారు. గ్రామాలలో పేద ప్రజలు ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. ఇటీవల అకాల మరణం చెందిన తెలంగాణ ముద్దుబిడ్డ ఉద్యమ ధ్రువతార సాయి చందు మరణం పార్టీకి తీరని లోటు అన్నారు. ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఎప్పుడు ఎవరికీ ఏం జరుగుతుందో తెలియదన్నారు. నియోజకవర్గంలో ఎక్కడ ప్రారంభించాలని అడగ్గానే గ్రామ ఆలూర్ సర్పంచ్ ఎమ్మెల్యే ఈ గ్రామం నుంచి ప్రారంభించ మన్నారని తెలిపారు. విద్యావంతులు ఎక్కువగా ఉన్న గ్రామం నియోజకవర్గం లోని పెద్ద గ్రామం ఆలూర్ అన్నారు. ఈ సదవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. చిన్న ఆపరేషన్ అయిన పెద్ద ఆపరేషన్ అయిన ఎంత ఖర్చు అయినా తమే భరిస్తామన్నారు. రక్త పరీక్ష మూత్ర పరీక్షలు అన్ని రకాల పరీక్షలు నిర్వహించి రెండు రోజుల్లో రిపోర్టుతో పాటు కావలసిన మందులు ఇంటికి అందిస్తామన్నారు.నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో నిష్ణాతులైన డాక్టర్లచే ఆరోగ్య రథం సేవలందిస్తుందన్నారు. కెసిఆర్ ప్రభుత్వం ఆరోగ్యానికి పెద్దపీట చేసిందని అల్వాల్ ఎర్రగడ్డ బీబీనగర్ రూట్ లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో వస్తున్నాయన్నారు. ప్రభుత్వం ఆరోగ్యశ్రీ వ్యాయం పెంచిందన్నారు. మండలంలోని పెద్దదైన ఆలూరు గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామన్నారు. శంకర్పల్లి ఆలూరు ను కలిపే రోడ్డు ఇప్పటికే మంజూరు చేశామన్నారు. ఆలూర్ ను మండలంగా మార్చేందుకు ముఖ్యమంత్రి దృష్టికి ఈ అంశం తీసుకువెళ్తామన్నారు. స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య మాట్లాడుతూ.... ఆరోగ్య రథం కార్యక్రమాన్ని ఆలూర్ ప్రారంభించినందుకు ధన్యవాదాలు తెలిపారు. మనిషి ఆరోగ్యం విషయంలో ఎప్పుడు ఏం జరుగుతుందో చెప్పలేమన్నారు. అందరి క్షేమం కోరి ఆయురారోగ్యంతో ఉండాలనే సంకల్పంతో వైద్య కార్యక్రమం చేపట్టిన రంజిత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రక్త మూత్ర బీపీ షుగర్ టెస్టులు ఖర్చుతో కూడుకున్న డయాలసిస్ చిన్న పెద్ద ఆపరేషన్లు ఉచితంగా చేస్తారన్నారు. ఆలూరు గ్రామంలో పెన్షన్ కార్డులు రేషన్ కార్డులు త్వరలో ఇస్తామన్నారు. ఆలూరు గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. ఆలూరు చేవెళ్ల లక్ష రోడ్డు మంజూరు చేశామని త్వరలో ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలోగ్రామ సర్పంచ్ విజయలక్ష్మి నర్సింలు. ఉప సర్పంచ్ కసిరి వెంకటేష్ ఎంపీపీ మల్గారి విజయలక్ష్మి వెంకటేశ్వర్ రెడ్డి వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్ చేవెళ్ళ జడ్పిటిసి మర్పల్లి మాలతి కృష్ణరెడ్డి మొయినాబాద్ జెడ్పిటిసి కాలె శ్రీకాంత్ మండల అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్ మొయినాబాద్ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి మండల యూత్ అధ్యక్షులు తోట శేఖర్ ఎంపీటీసీ 1 వి నరేందర్ ఎంపీటీసీ 2 గోవులారం యాదమ్మ దేవరంపల్లి సర్పంచ్ నరహరి రెడ్డి అంతారం సర్పంచ్ సులోచన అంజనేయులు గౌడ్ హస్తిపూర్ సర్పంచ్ వెంకటయ్య రేగడి ఘనాపూర్ మాజీ సర్పంచ్ తిప్పని రామ్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి నరేందర్ గౌడ్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మమ్మద్ గని ఎస్సీ సెల్ అధ్యక్షుడు రవీందర్ జూకర్ అన్నగారి జైపాల్ రెడ్డి ఆలూరు మాజీ ఎంపీటీసీ శ్రీశైలం మాణిక్య రెడ్డి చేవెళ్ల బేగరి నరసింహులు టిఆర్ఎస్ కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గోవిందపురం ఎల్ గ్రామంలో ఘనంగా ముత్యాలమ్మ జాతర



బోనకల్ , జులై 9 ప్రజా పాలన ప్రతినిధి:మండలంలోని గోవిందాపురం ఎల్ గ్రామంలోఆదివారం ముత్యాలమ్మ జాతర ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులతో డప్పు వాయిద్యాలతో వీధి వీధినా తిరుగుతూ వర్షాలు పడాలని మహిళలు బోనాలు ఎత్తుకొని ముత్యాలమ్మ దేవుని కొలువు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ముత్యాలమ్మ పండుగ ఘనంగా నిర్వహిస్తున్నామని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇసంపల్లి వెంకన్న, మగ్రి వెంకటేష్, జెట్టం వీరబాబు, సోమపోగు రమేష్ ,మంద యేసు, దొండపాటి వీరబాబు, కొమ్ము బూసి, జక్కుల జానకి రాములు, దువ్వల బిక్షం ,ఆదూరి మనోజు ,గడ్డిపర్తి వెంకటేష్ ,ముత్తారపు దేవస్వామి, కొండ ముత్తారపు చందు, మహిళలు తదితరులు పాల్గొని ముత్యాలమ్మ జాతర ఘనంగా నిర్వహించారు.

## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో వైభవంగా బోనాలు



సంగారెడ్డి, ప్రజాపాలన ప్రతినిధి: సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల మహోత్సవం వైభవంగా నిర్వహించారు. పద్మశాలి జిల్లా, పట్టణ మహిళ, యువజన సంఘాల నిర్వహణలో మహిళలు అందంగా అలంకరించిన బోనాలను నెత్తిన ఉంచుకుని సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని స్థానిక పద్మశాలి భవనం నుండి యఫ్ఆర్ఎస్ వరకు ఊరేగింపుగా తరలివెల్లారు. భక్తులు అత్యంత ఉత్సాహంగా భక్తి శ్రద్ధలతో డప్పు చప్పుళ్ళు, పోతురాజుల విన్యాసాలు, కళాకారులు, యువకుల నృత్యాలతో పట్టణ పుర వీధుల మీదుగా తరలివెల్లారు. అమ్మవారికి బోనాలు సమర్పించి అమ్మవారి కృప కటాక్షాలతో ప్రజలందరూ సుభిక్షంగా ఆయురారోగ్యాలతో ఉండాలని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిలుగా రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్, టియస్ పియస్ సి సభ్యులు సత్యనారాయణ, టిపిటిడిసిఎల్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, రాష్ట్ర పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు మ్యాడం బాబూరావు, యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గందె మల్లె రాజు,ప్రధాన కార్యదర్శి విక్రమాదిత్య,జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుండు సత్యనారాయణ, సుప్పాల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు భగవాన్ దాస్, కార్యదర్శి విశ్వనాథం జిల్లా యువజన సంఘం అధ్యక్షుడు రాము సాహితీ, ఉపాధ్యక్షుడు కొశికే కృష్ణ, మహిళ సంఘం అధ్యక్ష కార్యదర్శులు భారతి, సంగీత యువజన సంఘ అధ్యక్ష కార్యదర్శులు వెంకటేష్, నాగరాజు, పద్మశాలి సంఘం నాయకులు, సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సైదాపూర్, ప్రజా పాలన జూలై 09:మండలంలోని దుద్దెనపల్లి గ్రామంలో 1990బి1991లో జడ్పి హెచ్ ఎస్ లో పదవతరగతి చదివిన విద్యార్థులు ఆదివారం దుద్దెనపల్లి లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఆనందంగా నిర్వహించారు.అప్పుడు చదువుకున్న జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు.ఆట పాటల తో సంతోషంగా గడిపారు.డిగ్రీ చదువుతున్న రమ్య అనే విద్యార్థికి పై చదువుల కోసం ఆర్థిక సహాయం అందజేశారు.అనంతరం చదువు చెప్పిన గురువులు మల్లారెడ్డి,రమణయ్య,ప్రభాకర్,సత్యనారాయణ రెడ్డి,కనుకయ్యలను, అటెండర్ కనుకయ్యలను శాలువాలతో సన్మానించారు. పారిశుద్ధ్య కార్మికులకు కొత్త దుస్తులు అంద జేశారు.ఈ కార్యక్రమం నిర్వహణ రమేశ్, సత్యనారాయణ,సదానందం మిత్రులు నిర్వహించారు.ఇక్కడ దుద్దెన పల్లి గ్రామ సర్పంచ్ తాటిపెల్లి యుగెందర్ రెడ్డి, పాల్గొన్నారు.




**డెమొక్రటిక్ పిఆర్టియు సంఘం నూతనంగా అధ్యక్ష , కార్యదర్శులు గా ఎన్నికయిన జువ్వా జ్ఞానేశ్వరరావు , కుమార రాజు లను అభినందిస్తున్న ఎమ్మెల్సీ కల్పలత , గవర్నమెంట్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డైరెక్టర్ దేవానందరెడ్డి**

## సీఎం సహాయనిధి పేదలకు వరం లాంటిది

### బీఆర్ఎస్ నాయకులు బండి సతీష్ గౌడ్



వేడిపల్లి, జూలై 9 (ప్రజాపాలన ప్రతినిధి):సీఎం సహాయనిధి పేద ప్రజల జీవితాల్లో వెలుగు నింపుతుందని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బండి సతీష్ గౌడ్ పేర్కొన్నారు. కార్పొరేషన్ పరిధిలోని 16వ డివిజన్ గణేష్ నగర్ కాలనీకి చెందిన బిజిలి సంజయ్ సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన రూ 50 వేల చెక్కును మరియు బండారి శోభారాణికి రూ 10 వేల చెక్కును బండి సతీష్ గౌడ్ లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా బండి సతీష్ గౌడ్ మాట్లాడుతూ పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. సహాయనిధి పేద ప్రజలకు వెలుగులు నింపుతుందని అన్నారు. ఆపదలో సీఎం సహాయ నీది ఆపద్భందువునిగ ఆదుకుంటుందని అన్నారు. మానవతా దృక్పథంతో సీఎం కేసీఆర్ కు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఆర్థిక సహాయాన్ని మంజూరు చేస్తున్నారని అన్నారు. వైద్య చికిత్స చేసుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఎన్నో కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఆసరాగా నిలుస్తుంది,బాధితులు అవసరమైన సమయాల్లో సీఎం రిలీఫ్ ఫండ్ ను సద్వినియోగపర్చుకోవాలని తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందుకున్న లబ్దిదారులు సిఎం కెసిఆర్ కు,మంత్రి మల్లారెడ్డికి, కార్పొరేటర్ బండి రమ్య సతీష్ గౌడ్ కు,తెలంగాణ ప్రభుత్వానికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపి సంతోషాన్ని వ్యక్తపరిచారు.

## వాహనదారులకు ఇబ్బందులు





హైదరాబాద్ 9 జులై ప్రజాపాలన: రోడ్డు పైనే బిల్డింగ్ మెటీరియల్ మరియు వాహనాలు నిలపడం తో పలు వాహనదారులు ఇబ్బందులకు గురయ్యారు. ఆదివారం నాడు కూకట్ పల్లి ఫేస్ వన్ లోని రోడ్డు మీద బిల్డింగ్ మెటీరియల్ వాహనాలు తరచూ నిలపడం తో పలువురు వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. జిహెచ్ఎంసి అధికారులు ఇలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని పలువురు వాహనదారులు కోరుతున్నారు.

## ఉప్పరిగుడలో సన్నాహక ఎన్నికల సమావేశం





ఇబ్రహింపట్నం జూలై తేది 9ప్రజాపాలన ప్రతినిది: ఇబ్రహీంపట్నం మండలంలోని ఉప్పరిగూడ గ్రామంలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు నిన్న రాత్రి ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి సమన్వయకర్తలుగా తార్మాస్పేట్ ఎంపీటీసీ చేగూరు వెంకటేష్ అనాజ్పూర్ మాజీ ఉపసర్పంచ్ ఏళ్ల విజయభాస్కర్ రెడ్డి హాజరై సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ బూడిద రామ్ రెడ్డి హాజరయ్యారు సుమారు 30 మంది నాయకులు కార్యకర్తలు అభిప్రాయాలు సేకరించి వచ్చే ఎన్నికల్లో పార్టీ ప్రచారం చేయాలని సర్పంచ్ బూడిద రామ్ రెడ్డి మాట్లాడుతూ వివరించారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

## ప్రజాపాలన కథనానికి స్పందించిన పంచాయతీ పాలకవర్గం



శంకరపట్నం జూలై 09 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండల కేంద్రంలో ఇటీవల కురిసిన వర్షాలకు 'చెరువును తలపిస్తున్న రహదారి' ప్రజాపాలన ప్రచురించిన కథనానికి గ్రామ సర్పంచ్ పంచాయతీ పాలకవర్గం స్పందించారు. కరీంనగర్ వరంగల్ కు ప్రధాన రహదారి మండల కేంద్రం గుండా పోతుంది. మండల కేంద్రంలో గురువారం కురిసిన వర్షానికి రోడ్డు పూర్తిగా నీటితో నిండిపోగా చెరువును తలపించింది. ప్రజాపాలన ప్రచురించిన కథనానికి స్పందనగా జెసిబితో తవ్వి పైపులు వేసిరోడ్డుపై నీరు నిలవకుండా మరమ్మతులు చేపట్టారు.

## శుభకార్యానికి హాజరైన ప్రముఖ వైద్యులు డాక్టర్ కోటా రాంబాబు




బోనకల్ జూలై 9 ప్రజా పాలన ప్రతినిధి:మండల పరిధిలోని రావినూతల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమరబోయిన రాంబాబు కుమార్తె నూతన వస్త్రాలంకరణ వేడుకకు ప్రముఖ వైద్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ కోట రాంబాబు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో మండల నాయకులు ఉమ్మినేని కృష్ణ , కాంగ్రెస్ పార్టీ రావినూతల గ్రామ శాఖ అధ్యక్షుడు వట్టికొండ రామకృష్ణ , బంధం సైదులు , బంధం తిరుపతిరావు , ఉప సర్పంచ్ కాశీ కోటేశ్వరరావు ,గణపవరపు వెంకటేశ్వర్లు , చేబ్రోలు వెంకటేశ్వర్లు , కపిలవాయి సత్యనారాయణ రాజు,కొరివి సురేష్ , పుల్లయ్య , జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

## "ప్రాజెక్ట్ కే" టైటిల్ ఇదేనా.?




ఇప్పుడు పాన్ ఇండియా సినిమా దగ్గర హాట్ టాపిక్ గా నడుస్తున్న రెండు టాప్ మోస్ట్ చిత్రాలు కూడా పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ వే ఉన్నాయి అని చెప్పాలి. కాగా ప్రభాస్ అయితే హీరోగా నటిస్తున్న సలార్ ఇంకా ప్రాజెక్ట్ కే చిత్రాలు ఏదొక ఇంట్రెస్టింగ్ అంశంతో ఇప్పుడు చర్చగా మారుతూ ఉండగా ప్రాజెక్ట్ కే ని అయితే పాన్ వరల్డ్ హైప్ ని మేకర్స్ తీసుకొస్తున్నారు. అయితే మెయిన్ గా అసలు ఈ సినిమా టైటిల్ ఏంటి అనేది మొదటి నుంచి కూడా సస్పెన్స్ గా మారగా ఇపుడు టైటిల్ పై చాలానే ఇంట్రెస్టింగ్ మాటలు వినిపిస్తుండగా వాటిలో అయితే "ప్రాజెక్ట్ కల్కి" అనేది బాగా హైలైట్ అయ్యింది. అయితే ఈ సినిమా కాన్సెప్ట్ అనుగుణంగా ఇప్పుడు మరో ఇంట్రెస్టింగ్ టైటిల్ వైరల్ గా మారింది. మరి ఆ టైటిల్ నే "ప్రాజెక్ట్ కాలచక్ర" అట. మరి ఈ చిత్రం గతం, భవిష్యత్తుకి సంబంధించిన కాన్సెప్ట్ ఉంటుంది అని రివీల్ అయ్యింది. మరి ఈ టైటిల్ కూడా దానికి సెట్ అయ్యేలా ఉందని చెప్పాలి మరి ఇంతకీ మేకర్స్ ఏ టైటిల్ ని అయితే లాక్ చేసారో వేచి చూడాలి.

## "బ్రో" ఫస్ట్ సింగిల్ కి మిక్స్ రెస్పాన్స్!




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అలాగే యంగ్ హీరో సాయి ధరమ్ తేజ్ లు ప్రధాన పాత్రల్లో దర్శకుడు సముద్రఖని తెరకెక్కిస్తున్న లేటెస్ట్ డివోషనల్ ఎంటర్టైనర్ చిత్రం "బ్రో ది అవతార్". మరి టీజర్ వచ్చిన మంచి అంచనాలు అలా క్యారీ అవుతూ వస్తుండగా సినిమా ఫస్ట్ సింగిల్ కోసం అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మరి ఈ సాంగ్ ని అయితే ఎట్టకేలకు మేకర్స్ నిన్న రిలీజ్ చేయగా ఇది మాత్రం బాగా ఎగ్జైటెడ్ గా ఉన్న ఫ్యాన్స్ కి అంత కిక్ ఇవ్వలేదు అనే చెప్పాలి. ఒక్క పవన్ లుక్స్ వరకు సాంగ్ లో హైలైట్ కాగా వినడానికి వెంటనే చార్ట్ బస్టర్ రేంజ్ లో అయితే ఈ సాంగ్ లేదనే చాలా మంది ఫ్యాన్స్ సోషల్ మీడియాలో అంటున్నారు. దీనితో పవన్ థమన్ కాంబినేషన్ పై ఉన్న అంచనాలు పైగా వారి ఫస్ట్ సింగిల్ అంటే ఇన్స్టంట్ హిట్ అనేది కొంచెం తగ్గింది అని చెప్పాలి. అయితే ఈ సినిమా విషయంలో ఈ ఒక్క సాంగ్ పక్కన పెడితే ఆల్రెడీ బ్యాక్గ్రౌండ్ స్కోర్ కి హిట్ ట్యూన్ ని థమన్ ఇచ్చేసాడు. మోషన్ పోస్టర్ టీజర్ లో విన్న ట్యూన్ కోసం అయితే చాలా మంది ఎదురు చూస్తున్నారు. మరి ఇది వచ్చాక మంచి హైప్ రావచ్చు.

## ప్రభాస్ పవర్ వల్లే ఈ భారీ ట్రెండ్ సాధ్యమైంది

సూటిగా చెప్పు సుత్తి లేకుండా అన్నది ఇప్పటి సినీ ఫార్ములా. అందుకు తగ్గట్టుగానే ఎంత పెద్ద కథనైనా కోసేసి.. రెండున్నార గంటలకు కాస్త అటు ఇటుగా సినిమాలను తెరకెక్కిస్తున్నారు దర్శక నిర్మాతలు. కానీ దర్శక ధీరడు రాజమౌళి తెరకెక్కించిన 'బాహుబలి' సిరీస్తో ఆ ఫార్ములన్నింటినీ పక్కన పెట్టి.. ఈ రెండు భాగాల ట్రెండ్కు శ్రీకారం చుట్టారు. ఆయన తనదైన స్టైల్లో కథను రసవత్తరంగా చూపించి భారీ సక్సెస్ను అందుకున్నారు. దీంతో ఒక్కసారిగా సౌత్ ఇండస్ట్రీ రూపురేఖలు మారిపోయింది. భారీ చిత్రాలను తీయాలని కలలు కనే దర్శకులకు జక్కన్న స్ఫూర్తిగా నిలిచారు. ఇక అదే బాటలో వచ్చిన 'కేజీయఫ్' సిరీస్ కూడా ఇదే ఫార్ములాను ఉపయోగించి ఓ బలమైన కాన్సెప్ట్తో సౌత్ ఇండస్ట్రీని షేక్ చేసింది. రెండు భాగాలుగా తెరకెక్కి అద్భుత విజయాన్ని అందుకున్న ఈ సినిమా త్వరలో మూడో పార్ట్ కూడా రానున్నట్లు టాక్ నడుస్తోంది. ఇటువంటి సినిమాలకు దక్కిన ప్రేక్షకాదరణతో చిత్రసీమలో పాపులరైన స్టోరీ టెల్లింగ్ విధానంలో కొత్త మార్పులకు నాంది పలికినట్టైంది. దీంతో నిర్ణీతమైన నిడివిలో చెప్పలేని పెద్ద కథల్ని.. పలు భాగాలుగా విడగొట్టి తెరకెక్కించడం ఓ పెద్ద ట్రెండ్గా మారిపోయింది. ఇటీవలే తమిళ దర్శకుడు మణిరత్నం 'పొన్నియిన్ సెల్వన్' సిరీస్ను రెండు భాగాలుగా రూపొందించి.. అక్కడి చిత్రసీమలో భారీ హిట్ను అందుకున్నారు. ఇందుకు స్ఫూర్తి మన దర్శక ధీరుడు రాజమౌళి అంటూ ఆయన పలు సందర్భాల్లో ఎంతో గొప్పగా చెప్పుకొచ్చారు. అయితే ఒకప్పుడు స్టార్ హీరోల చిత్రాలకే పరిమితమైన ఈ సిరీస్ ట్రెండ్ను.. ఇప్పుడు అందరు హీరోలు అందిపుచ్చుకుంటున్నారు. ఈ క్రమంలో చిత్ర సీమలో త్వరలో ఎన్నో చిత్రాలు పలు భాగాలుగా వచ్చేందుకు రెడీ అవుతున్నాయి. ఎంతమంది హీరోలు ఈ ట్రెండ్ను అందిపుచ్చుకున్నా.. ఈ ట్రెండ్ మొదలైంది మాత్రం హీరో ప్రభాస్తోనేని చెప్పాలి. జక్కన్న రూపొందించిన బాహుబలి 1లో ప్రభాస్ నటనకు కనెక్ట్ అయిన ప్రేక్షకులు రెండు భాగం కోసం ఎంతో ఆతృతగా ఎదురుచూశారు. కథ పరంగా బాగున్నప్పటికీ దర్శక ధీరుడు తెరకెక్కించిన తీరుతో పాటు ప్రభాస్ యాక్టింగ్ ఈ సినిమాకు హైలైట్గా నిలిచింది. ఇప్పుడు ఆయన



నటిస్తున్న కొత్త భారీ బడ్జెట్ చిత్రాలు 'సలార్' 'ప్రాజెక్ట్ కె' కూడా రెండు భాగాలుగానే తెరకెక్కనున్నాయి. అంటే ఒకరకంగా చెప్పాలంటే ప్రభాస్తో పాటు ఇతర స్టార్ హీరోలు.. ఇలా మల్టీ పార్ట్గా సినిమాలు చేసేందుకు ఆసక్తి చూపడం వల్లే.. దర్శకులు తమ ఊహలు క్రియేటివిటీ పరిధిని పెంచి.. భారీ స్థాయిలో సినిమా స్కేల్ స్పాన్ను పెంచుతున్నారు. అయితే ఈ మల్టీ పార్ట్స్ ఫార్ములా ఒక్కటే సరిపోదు.. సినిమా బాగా ఆడాలంటే.. వాటికి మంచి విజువల్స్తో పాటు ఆకట్టుకునే కథా కథ చెప్పే విధానం రసవత్తరంగా ఉండాలి. అయితే బాలీవుడ్ మాత్రం ఈ ఫార్ములాను సక్సెస్ చేయడానికి ఇంకా ప్రయత్నిస్తునే ఉంది. ఓ వైపు టైగర్ ష్రాప్ హృతిక్ రోషన్ నటించిన 'వార్' మూవీ సిరీస్ రూపొంలో వచ్చినప్పటికీ.. అవి బాలీవుడ్కే పరిమితమయ్యాయి. ఇక 'బ్రహ్మాస్త్ర' కూడా సిరీస్ ఫార్ములాను ఉపయోగించింది. తొలి భాగం డీసెంట్ టాక్ను అందుకోగా.. ఇప్పుడు దానికి సీక్వెల్స్ చిత్రీకరణ మొదలైంది. మరి ఇవి ఏ మేరకు ఆకట్టుకుంటాయో..


## అమ్మనాన్నలు తలదించుకునేలా చేసా! నాగశౌర్య



యంగ్ హీరో నాగశౌర్య కెరీర్ జర్నీ గురించి చెప్పాల్సిన పనిలేదు. ఛలో సినిమాతో నటుడిగా బాగా పాపులర్ అయ్యాడు. ఆ తర్వాత చాలా సినిమాలు చేసాడు గానీ ఆశించిన ఫలితాలు రాలేదు. అయితే పరాజయాల నేపథ్యంలో పడిన కొన్ని తప్పటడుగులు గురించి ఓ సందర్భంలో గుర్తు చేసుకున్నాడు. తను చేసిన తప్పుల కారణంగా తన తల్లిదండ్రులు తల దించుకున్నారని అన్నారు. అలా పేరెంట్స్ తల దించుకున్నా ఇచ్చిన మాటకు కట్టుబడ్డాను అన్న తృప్తి మిగిలిందన్నాడు. మరి ఎందుకు అలా తలదించుకునేలా చేయాల్సి వచ్చింది. ఏ సినిమా అతన్ని అంతగా ఇబ్బంది పెట్టిందో? వివరాల్లో వెళ్తేనే గానీ క్లారిటీ రాదు. ఛలో తర్వాత కణం అమ్మమ్మగారిల్లు సినిమాలు చేసాడు. అవి పెద్దగా ఆడలేదు. ఆ తర్వాత నర్తనశాల అనే మరో సినిమా చేసాడు. రొమాంటిక్ కామెడీ నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమాని శ్రీనివాస్ చక్రవర్తి తెరకెక్కించాడు. నాగశౌర్య సొంత బ్యానర్ ఐరా క్రియేషన్స్ లోనే నిర్మాణం జరిగింది. సినిమాకి బడ్జెట్ భారీగానే కేటాయించి చేసారు. అయితే ఈ సినిమా పరాజయం చెందింది. కానీ ఈ సినిమా ఫ్లాప్ గురించి నాగశౌర్యకి రిలీజ్ కి ముందుగానే తెలుసుట. కానీ దర్శకుడికి ఇచ్చిన మాట కోసం ఆ సినిమా చేసినట్లు తెలిపాడు. ఆ మాట నిలబెట్టుకోకపోతే ఉన్నా ఒకటే పోయినా ఒకటేఅన్న ఉద్దేశంతో కెరీర్ గురించి ఆలోచించకుండా మాట కోసం కట్టుబడి ఆ సినిమా చేసినట్లు తెలిపాడు. అందుకే ఆ తప్పు చేయాల్సి వచ్చింది. కానీ నేను చేసిన తప్పుకి అమ్మనాన్నలు తలదించుకున్నారు. కానీ మాట నిలబెట్టుకున్నాను అన్న సంతృప్తి కలగింది అన్నాడు. నాగశౌర్య సినిమా ప్రయాణంలో ఆయన తల్లిదండ్రులు.. పెదనా న్నలు..చిన్నాన్నలు అంతా ఇన్వాల్వ్ అవుతుంటారు. ముఖ్యంగా వాళ్ల అమ్మగారు యంగ్ హీరో కెరీర్ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుం టారు. అన్నీ ఆమె దగ్గరుండి చూసుకుంటారు. కుమారుడి సక్సెస్ కోసం ఆకుటుంబంతో పాటు తల్లి వ్యక్తిగతంగా కష్టపడుతుంటారు. నాగశౌర్య నిర్ణయాల వెనుక వాళ్ల మదర్ ఉంటారు అని ఎప్పటి నుంచో వినిపిస్తున్నదే.

## 'ఏజెంట్' ఓటీటీ.. ఇది పరిస్థితి

అక్కినేని యువ హీరో అఖిల్ సురేందర్ రెడ్డి దర్శకత్వంలో చేసిన ఏజెంట్ మూవీ ఎంత పెద్ద డిజాస్టర్ అయ్యిందో అందరికి తెలిసిందే. అనిల్ సుంకర ఈ చిత్రంతో కెరియర్ లో భారీ నష్టాన్ని చవిచూశారు. అఖిల్ నటించిన మొదటి మూవీ అఖిల్ కంటే ఏజెంట్ అతిపెద్ద డిజాస్టర్ అని చెప్పాలి. ఈ మూవీ ఫెయిల్యూర్ నిర్మాత అనిల్ సుంకరని బాగా డిస్టర్బ్ చేసింది. రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో మరోసారి ఏజెంట్ ఫెయిల్యూర్ తర్వాత తాను ట్వీట్ చేయడానికి కారణాలు చెప్పారు. స్క్రిప్ట్ లేకుండా సినిమా చేయడం వలన తాను ఎంత నష్టపోయానో అందరికి తెలియాలని మరొకరు తనలా దెబ్బతినకూడదు అని ట్వీట్ చేయడం జరిగిందని పేర్కొన్నారు.




ఇదిలా ఉంటే ఈ మూవీ డిజిటల్ రైట్స్ ని సోనీ లీవ్ ఛానల్ తీసుకుంది. మే 19న రిలీజ్ చేయనున్నట్లు ఎనౌన్స్ చేశారు. ఎందుకనో తరువాత స్ట్రీమింగ్ వాయిదా పడింది. రెండు మూడు సార్లు రిలీజ్ డేట్ చెప్పి మరి స్ట్రీమింగ్ ఆపేశారు. దీనిపై నిర్మాత అనిల్ సుంకర క్లారిటీ ఇచ్చారు. ఓటీటీ స్ట్రీమింగ్ కి సంబంధించి ఎలాంటి అడ్డంకులు లేవని చానల్ అంతర్గత సంబంధమైన విషయాల కారణంగా మూవీ లేట్ అవుతుందని చెప్పారు. ఇదిలా ఉంటే తాజాగా వినిపిస్తోన్న సమాచారం ప్రకారం ఏజెంట్ మూవీ సోనీ లీవ్ స్ట్రీమింగ్ శాశ్వతంగా ఆగిపోయిందనే టాక్ వినిపిస్తోంది. ఈ సినిమాని స్ట్రీమింగ్ చేయడం వలన ఎలాంటి ప్రయోజనం ఉండదని భావించి ఆపేసినట్లుగా ఇండస్ట్రీ వర్గాలలో చెప్పుకుంటున్నారు. అయితే చాలా డిజాస్టర్ సినిమాలు ఓటీటీలో రిలీజ్ అవుతున్నాయి. కాని ఏజెంట్ సినిమా మాత్రం ప్రేక్షకుల ముందుకి రావడం లేదు. మొత్తానికి అఖిల్ కి ఏజెంట్ మూవీ సిల్వర్ స్క్రీన్ మీదనే కాకుండా ఇప్పుడు డిజిటల్ స్ట్రీమింగ్ ఛానల్స్ లో కూడా ఊహించని పరాభవం మిగిల్చింది అని చెప్పొచ్చు. సురేందర్ రెడ్డి లాంటి స్టార్ దర్శకుడి నుంచి వచ్చి డిజిటల్ స్ట్రీమింగ్ కి కూడా నోచుకోలేకపోయిన సినిమాగా ఏజెంట్ మూవీ చరిత్రలో నిలిచిపోతుందేమో చూడాలి.

## ఫుల్ స్వింగ్ లో "సలార్" కి ఈ పనులు.!




పాన్ ఇండియా రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా శృతి హాసన్ హీరోయిన్ గా సెన్సేషనల్ మాస్ దర్శకుడు ప్రశాంత్ నీల్ తెరకెక్కించిన లేటెస్ట్ భారీ యాక్షన్ థ్రిల్లర్ చిత్రం "సలార్". మరి మొన్ననే వచ్చిన సాలిడ్ టీజర్ కట్ తో మరింత హైప్ ని రేపిన ఈ చిత్రం ఈ రెస్పాన్స్ తో నెక్స్ట్ బిగ్ ట్రీట్ ట్రైలర్ కి కూడా మేకర్స్ ముహూర్తం ఫిక్స్ చేసేసారు. ఇక ఇదిలా ఉండగా ఈ సినిమాపై లేటెస్ట్ అప్డేట్ ఒకటి తెలుస్తుంది. ప్రస్తుతం మేకర్స్ అయితే సినిమా తాలూకా మ్యూజిక్ వర్క్ లో అయితే బిజీగా ఉన్నారు. మరి ఈ పనులు చెన్నై లో అయితే జరుగుతుండగా సంగీత దర్శకుడు రవి బస్రూర్ అలాగే తన టీం అయితే ఫుల్ స్వింగ్ లో సలార్ బ్యాక్గ్రౌండ్ స్కోర్ అలాగే సౌండ్ మిక్సింగ్ పనులు చేస్తున్నారట. మరి ఈ చిత్రానికి వన్ ఆఫ్ ది బెస్ట్ సౌండ్ ఇంజనీర్ రాజకృష్ణన్ అయితే వర్క్ చేస్తున్నట్టుగా మేకర్స్ కన్ఫర్మ్ చేసారు.

Ph: 7660027682
SNEHA MACS Ltd
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED"
స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్
Regd.No. TS/DCO/HYD/MACS/2017/314Dt 30th May 2017
SNEHA GROUP OF ORGANISATIONS SNEHA CLUB 22 YEARS CELEBRATIONS
మీ డిపాజిట్ 7 సం.కే రెట్టింపు (DOUBLE)
మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ల కు చదువ్వుకు, పెల్లి కోసం కానుకగా
5 సం.ల ఫిక్స్ డ్ డిపాజిట్ పై 12% వడ్డీ
గత 20 సం.లు గా సమాజ మార్పు కోసం కంపెనీకి వచ్చే లాభాలను పేద ప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ SOCIAL ENGINEERING చేస్తున్నాం
H.No.6-2-19/3/12, 3rd Floor,DOULAT PLAZA, LAKDIKAPOOL, HYDERABAD,TELANGANA - 500 004
Email: snehamacsltd@gmail.com

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989